జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 25, ఏప్రిల్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




## ఉత్తరాంధ్ర ద్రోహి జగన్

నెల్లిమర్ల ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్

# జగన్ 'పుష్ప'విలాసం

- ఎన్డీయేకు 240 సీట్లు దాటకూడదని ప్రార్థించాలన్న జగన్
- అప్పుడు వైసీపీ మద్దతుతో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమట
- విశాఖస్టీల్ ఉద్యోగ నేతలతో జగన్ మనసులో మాట
- గత ఎన్నికల్లో 25 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రం మెడలు వంచుతానన్న జగన్
- ప్రత్యేక హెూదా సాధిస్తానన్న వాగ్దానం
- మన మద్దతు అవసరం లేదు కాబట్టి మౌనంగా ఉన్నామని మాటమార్చిన వైనం
- ఇప్పుడు మళ్లీ పాతపాటనే పాడుతున్న జగన్
- అంటే బీజేపీతో వైసీపీ తెరచాటు దోస్తానా నిజమేనా?
- అందుకేనా ఏపీలో కేంద్రం దూకుడు పెంచడం లేదా?
- డీజీపీ, సీఎస్ బదిలీల ఆలస్యం వెనుకా ఇదే కోణమా?
- జగన్ వ్యాఖ్యలతో తలపట్టుకుంటున్న కమలదళం
- బీజేపీ-వైసీపీ బంధం నిజమేననుకునే ప్రమాదంపై ఆందోళన



(మార్తి సుబ్రహ్మణ్యం)

బొప్పూడి సభలో ప్రధాని మోదీ ఏపీ సీఎం జగన్ సర్కారును ఎందుకు విమర్శించలేదు?

నర్సాపురం ఎంపీ సీటు రఘురామకృష్ణంరాజుకు బీజేపీ సీటు రాకుండా అడ్డుపడ్డ బాహుబలి ఎవరు?

ఏపీలో ఇన్చార్జి డీజీపీ ఇంకా ఎందుకు బదిలీ కాలేదు?

సీఎస్‌ను మార్చాలని రాష్ట్ర బీజేపీ ఫిర్యాదు చేసినా ఎందుకు స్పందించడం లేదు?

డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు కేసు క్యాట్‌లో విచారణపర్వం ఎందుకు కొన'సాగుతోంది'? పోలింగ్ వరకూ అది ఎందుకు కొనసాగుతోంది?

చంద్రబాబు-పవన్‌పై ఒంటికాలితో లేస్తున్న సీఎం జగన్.. మోదీ-బీజేపీని ఎందుకు విమర్శించడం లేదు?

మామూలుగా అయితే ఇవ న్నీ భేతాళప్రశ్నలేవీ కాదు. మెడ-మోకాలులో కాస్తంత గుజ్జున్న అందరికీ తట్టే సందే హాలే. కానీ... తాజాగా వైసీపీ అధినేత జగన్, కేంద్రంలో బీజేపీకి 240 సీట్లు దాటకపోతే అప్పుడు వైసీపీ మద్దతుతో కేంద్రం ఏర్పాటుచేస్తుందంటూ చేసిన వాఖ్యలు.. పై సందేహాలకు సమాధానం దానంతట అదే వచ్చి తీరాలి.

మరి బీజేపీ-వైసీపీ రహస్య ప్రేమ ఇంకా కొనసాగు తోందా? రెండు పార్టీలూ ఇంకా ఢిల్లీలో దోస్తీ-గల్లీలో కుస్తీ పాలిసీ కొనసాగిస్తున్నాయా? అదే నిజమైతే ఏపీలో 'పువ్వు' నవ్వుల పాలవుతుంది కదా?.. ఇదీ ఇప్పుడు జగన్ వ్యాఖ్యల తర్వాత తెరపైకొచ్చిన చర్చ.

కొన్ని బంధాలు.. అనుబంధాలు దాచినా దాగవు. మనసులో నాటుకుపోయిన ప్రేమాభిషేకం.. ఎక్కడోచోట బయటపడుతూనే ఉంటుంది. వైసీపీ-బీజేపీ బంధం కూడా అలాంటిదేనని మరోసారి బయటపడింది. కాదు.. స్వయంగా జగనన్నే బయటపెట్టారు.. బయటపడ్డారు! అదెలాగ ంటే.. జగనన్నను విశాఖ స్టీల్‌ప్లాంట్ నేతలు కలిశారు. ఇప్పటివరకూ వారి ముఖమే చూడని జగనన్న, ఎన్నికల అవసరార్థం వారిని చూసేందుకు దయతలిచారు. సరే.. వారంతా తమ సమస్యలు ఏకరవు పెట్టుకోవడం రొటీన్‌కు భిన్నమేమీ కాదు.

అయితే మీ సమస్యలు పరిష్కరిస్తాననో, నేను మళ్లీ సీఎం అయిన తర్వాత కేంద్రంతో కొట్లాడయినా పరిష్కరిస్తానని చెప్పాల్సిన సీఎం జగనన్న.. "ఈసారి కేంద్రంలో బీజేపీకి 240 సీట్లు దాటకూడదని ప్రార్థించండి. అప్పుడు వైసీపీ మద్దతుతో బీజేపీ కేంద్రంలో ప్రభుత్వం

మిగతా.. 2లో



# జగన్ పాలనలో చక్కెర కూడా చేదే..

- ఒక్కప్పుడు బియ్యం కేజీ రూ.40 ఉంటే ఇప్పుడు రూ.60
- కందిపప్పు గతంలో రూ.87 ఉంటే ఇప్పుడు రూ.160
- చింతపండు రూ.122 ఇప్పుడు రూ.240.
- వంటనూనే రూ.60 ఇప్పుడు రూ.120
- గ్యాస్ సిలిండర్ గతంలో రూ.726 ఇప్పుడు రూ.1175
- రూ.200 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు రూ.1000 వస్తోంది
- చెప్పుకుంటూ పోతే అన్నింటి మీద రెట్టింపు భారం
- నాకు కూతుర్లు లేరు...మీరే నా ఇంటి ఆడబిడ్డలు..అక్కచెల్లెమ్మలు
- నేనెప్పుడూ మహిళల పక్షపాతినే
- పెద్ద కొడుకులా ప్రతి కుటుంబానికి సేవ చేస్తా
- మహాశక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు
- శ్రీకాకుళం మహిళా సదస్సులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

శ్రీకాకుళం :

" ఒక్కప్పుడు బియ్యం కేజీ రూ.40 ఉంటే ఇప్పుడు రూ.60కి పెరిగింది. కందిపప్పు గతంలో రూ.87 ఉంటే ఇప్పుడు రూ.160, చింతపండు రూ.122 ఇప్పుడు రూ.240కి పెంచారు. వంటనూనే రూ.60 ఇప్పుడు రూ.120, పంచదార కూడా ఈ ప్రభుత్వంలో చేదైపోయింది. గ్యాస్ సిలిండర్ గతంలో రూ.726 ఇప్పుడు రూ.1175 కు పెరిగింది. రూ.200 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు రూ.1000 వస్తోంది. చెప్పుకుంటూ పోతే అన్నింటి మీద రెట్టింపు భారం పడింది. టీడీపీ హయాంలో మహిళల పేరుమీద ఇళు కట్టించి ఇచ్చాం. తాగుడుకు బానిసై ఇళ్లు తాకట్టు పెట్టే పరిస్థితి రాకుండా ఉండాలని మీ పేరుపై కట్టించాం. మహిళల్లో అక్ష్యరాస్యత పెంచాం. బిడ్డలను చదివించి మంచి ఉద్యోగాలలో స్థిరపడేలా చేశారంటే దానికి తెలుగుదేశం పార్టీ. ఉన్నత స్థితిలో ఉన్న మహిళలను చూస్తే నాకు

మిగతా.. 3లో

- అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత కేసీఆర్...
- నిన్న నాలుగు గంటలు టీవీ స్టుడియోలో కూర్చున్నాడు..
- కాళేశ్వరం డిజైన్ మందేసి గీశాడో.. దిగాక గీశాడో కూలింది...
- నీకు దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రా
- హరీష్‌రావు...రాజీనామా పత్రంతో రెడీగా ఉండు
- రామప్ప శివుడి సాక్షిగా, వేయి స్తంభాల గుడి సాక్షిగా, భద్రకాళి సాక్షిగా మాట ఇస్తున్నా
- రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి నీ సంగతి తేలుస్తాం..
- ఆనాడు పెట్రోల్ పోసుకున్న నీకు... అగ్గిపెట్టే దొరకలేదని చెప్పినట్లు కాదు...
- వరంగల్ జన జాతర సభలో కేసీఆర్, హరీష్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

# మామా అల్లుళ్లు తోక తెగిన బల్లుల్లా ఎగిరిపడుతున్నారు



వరంగల్, మహానాడు:

ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కేసీఆర్, హరీష్‌రావుపై ఫైర్ అయ్యారు. ఆయన మాట్లాడుతూ మామా అల్లుళ్లు తోక తెగిన బల్లుల్లా ఎగిరిపడుతున్నారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నిన్న నాలుగు గంటలు టీవీ స్టుడియోలో కూర్చున్నాడు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజ్కెన్ మందేసి గీశాడో.. దిగాక గేశాడో కూలిపోయింది...కేసీఆర్‌కు నేను సవాల్ విసు రుతున్నా... నువు కట్టిన కాళేశ్వరం అద్భుతమైతే చర్చకు రా.. నీకు దమ్ము ధ్కెర్యం ఉంటే కాళేశ్వరంపై చర్చకు రా

మిగతా.. 2లో





కుమార్ విశ్వజిత్ ఇంటిలిజెన్స్ చీఫ్, బెజవాడ పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి రామకృష్ణ

# నిఘా దళపతి విశ్వజిత్

- బెజవాడ సీపీగా పీహెచ్‌డి రామకృష్ణ
- ఈసీ నిర్ణయం

విజయవాడ,మహానాడు:


ఇంటలిజన్స్ చీఫ్‌గా కుమార్ విశ్వజిత్, విజయవాడ పోలీసు కమిషనర్‌గా పిహెచ్‌డి రామకృష్ణ నియమితులయ్యారు. ఇంటలిజన్స్ చీఫ్‌గా ఉన్న పీఎస్సార్ ఆంజనేయులు, విజయవాడ పోలీసుకమిషనర్‌గా ఉన్న కాంతిరాణా తాతాలను తప్పిస్తూ ఈసీ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు వారి స్థానంలో ఇంటలిజన్స్ చీఫ్‌గా కుమార్ విశ్వజిత్, బెజవాడ సీపీగా రామకృష్ణను నియమిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది.

దానికంటే ముందు.. ఇంటలిజన్స్ చీఫ్ పోస్టు కోసం కుమార్ విశ్వజిత్, అతుల్‌సింగ్, ఎన్.సంజయ్ పేర్లు సూచిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈసీకి జాబితా పంపించారు. అదేవిధంగా విజయవాడ పోలీసు కమిషనర్ కోసం మనీష్‌కుమార్‌సిన్హా, పిహెచ్‌డి రామకృష్ణ, హరికృష్ణ పేర్లు సిఫార్సు చేశారు. అందులో ఇంటలిజన్స్ చీఫ్‌గా విశ్వజిత్, బెజవాడ సీపీగా రామకృష్ణను ఈసీ ఎంపిక చేసింది. నిజానికి విజయవాడ సీపీగా వైసీపీ ఎంపి విజయసాయిరెడ్డి, కడప ఎంపి అవినాష్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన ఒక అధికారి వస్తారన్న ప్రచారం రెండురోజుల పాటు వినిపించింది. కానీ ఈసీ అన్ని కోణాలు పరిశీలించి, విశ్వజిత్-రామకృష్ణను ఎంపిక చేసింది.

మిగతా.. 2లో

# నేదదిరిన రాజు గారు!

- స్థాయికి తగిన సింహాసనం.!
- వయసుకి తగిన సౌకర్యం.!
- కోరుకోని వ్యక్తిత్వం.!
- అశోక్ గజపతిరాజు నైజం.!



తన కుమార్తె, విజయనగరం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి అదితి గజపతిరాజు నామినేషన్ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు

# వైఎస్సార్‌ను తిట్టిన బొత్స... నీకు తండ్రి సమానుడా?

- విజయమ్మను సైతం అవమానించాడు..
- ఆయన్ను దుమ్మెత్తిపోసిన వాళ్లకే పెద్దపీట వేశావ్
- నిజమైన అభిమానులు పనికిరారా?
- నీ కోసం పాదయాత్ర చేసిన వారు...
- గొడ్డలిపోటుకు గురైన వారు ఏమీ కారు...
- రేపల్లె సభలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి వ్యాఖ్యలు

రేపల్లె, మహానాడు:

న్నికల ప్రచారంలో భాగంగా బుధవారం



రేపల్లెలో జరిగిన బహిరంగ సభలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి ప్రసంగించారు. పొద్దున పేపర్‌లో చూశా.

మిగతా.. 2లో

భజనపరుల అత్యుత్సాహం జగన్‌కే ప్రమాదం
తరువాయి 5లో

గులకరాయితో జగన్ డ్రామా
తరువాయి 4లో

ఎన్నికలను నియంత్రించలేం...
తరువాయి 5లో

పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఉద్యోగులంతా వినియోగించుకోవాలి
తరువాయి 6లో

బిసిలను అవమానిస్తే జైలుకు!
తరువాయి 8లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 25, ఏప్రిల్ 2024

## మామా అల్లుళ్లు తోక తెగిన
# బల్లుల్లా ఎగిరిపడుతున్నారు

(మొదటిపేజీ తరువాయి..)

అని సవాల్ విసిరారు. రామప్ప శివుడి సాక్షిగా, వేయి స్తంభాల గుడి సాక్షిగా, భద్రకాళి అమ్మవారి సాక్షిగా మాట ఇస్తున్నా...పంద్రాగస్టులోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తా...హరీష్‌రావు..రాజీనామా పత్రం జేబులో పెట్టుకుని రెడీగా ఉండు..నీ సంగతి తేలు స్తాం...ఆనాడు పెట్రోల్ పోసుకున్న నీకు అగ్గిపెట్టే దొరకలేదని చెప్పినట్లు కాదని వ్యాఖ్యా నించారు.

### వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం

వరంగల్ ప్రజల అండతో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. ఆగిపోయిన ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతీ గ్రామానికి నీళ్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ఇండస్ట్రియల్ కారిడార్‌ను నెల కొల్పి నిరుద్యోగ యువకులకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తాం.. వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కును అభివృద్ధి చేస్తాం..వరంగల్‌లో ఎయిర్‌పోర్టు అభివృద్ధి చేసి మహర్దశ కల్పిస్తాం. వరంగల్ నగరాన్ని పట్టి పీడిస్తున్న చెత్త సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం. కాకతీయ యూనివర్సిటీకి కొత్త వీసీని నియమించి యూనివర్సిటీని ప్రక్షాళన చేస్తాం..ఉత్తర తెలంగాణ అంతా వరంగల్ వైపుచూసేలా నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.

### భూ కబ్జాకోరు రమేష్ కావాలా? పేదల మనిషి కావ్య కావాలా?

రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసి ఆత్మహత్యలు ఆపుతానని మోదీ హామీ ఇచ్చారు..కానీ ఆత్మహత్యలు ఆగలేదు.. రైతుల ఆదాయం పెరగలేదు.. బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పా టు చేయకుండా ఈ ప్రాంతానికి మోదీ మోసం చేశారు..కాజీపేటకు రావాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని తరలించుకుపోయారు.. బీజేపీ నేతలకు మత పిచ్చి పట్టుకుంది..భూములు ఆక్ర మించుకున్న ఆరూరి రమేష్ అంగీ మార్చి, రంగు మార్చి వస్తుండు...ఏ రూపంలో వచ్చినా.. ఏ వేషంలో వచ్చినా ప్రజలు బండకేసి కొడతారు... భూములు ఆక్రమించుకునే ఆరూరి రమేష్ కావాలో.. పేదలకు వైద్యం అందించే కడియం కావ్య కావాలో తేల్చుకోండి.. ఆరూరి రమేష్‌కు ఓటు వేస్తే.. అనకొండగా మారి మీ భూములను మింగేస్తాడని హెచ్చరించారు.

### ఆ నలుగురిదే రాజ్యమిక్కడ...

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ టీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీపై అనేక దౌర్జ న్యాలు జరిగాయి. దయాకర్‌రావు నుంచి మొదలు, ఆరూరి రమేష్, గండ్ర వెంటక రమణా రెడ్డి, చల్లా ధర్మారెడ్డి వరకు ప్రజల మీద పడి కోట్లాది రూపాయలు ప్రజల సొమ్ము తిని ప్రజలకేం చేయలేదు. వరంగల్‌లోని క్రషర్‌లు, గ్రానైట్ కంపెనీలు కేవలం వీళ్ల నలుగురి పేరు మీదనే ఉంటాయి. చేనేత కార్మికులకు ప్రత్యేక నిధి కేటాయించి ఆదు కోవాలని సీఎంకు విన్నవిస్తున్నాను. వరంగల్‌లో 60 వేల మంది మైనార్టీలు దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్నారు. వారికి నివాస సౌకర్యాన్ని కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్లను కొనసాగించాలని విన్నవిస్తున్నాను. ప్రతి ఇంటి నుంచి ఒకరు ఉపాధి, ఉద్యోగా వకాశాలను పొందేలా కార్యాచరణను అమ లు చేయాల్సిన అవసరం ఉంది. వీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో వరంగల్‌కు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇండస్ట్రియల్ కారిడార్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తీసుకొచ్చేందుకు మార్గం సుగమమవుతుంది. రాబోయే రోజుల్లో అన్ని అంశాలతో డీపీఆర్ తయారుచేయించి అభివృద్ధి కార్యక్రమాలను గొప్పగా చేపడతాం. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.


# వైఎస్సార్‌ను తిట్టిన బొత్స... నీకు తండ్రి సమానుడా?

(మొదటిపేజీ తరువాయి..)

బొత్స సత్యనారాయణ జగన్‌కి తండ్రి సమానులు అన్నారు. ఇదే బొత్స సత్యనారాయణ అసెంబ్లీలో వైఎస్సార్‌ను తిట్టిపోసిన వ్యక్తి. ఇదే బొత్స వైఎస్సార్‌ను తాగుబోతు అని తిట్టాడు. ఇదే బొత్స జగన్‌కు ఉరిశిక్ష వేయాలని అన్నాడు. జగన్ బినామీలు అన్నాడు. విజయమ్మను సైతం అవమానపరిచాడు. ఇలాంటి బొత్స జగన్‌కి తండ్రి సమానులు అయ్యారు. జగన్ క్యాబినెట్‌లో ఉన్న వాళ్లందరూ వైఎస్సార్‌ను తిట్టిన వాళ్లే... జగన్ వారికే పెద్దపీట వేశారు. నిజంగా ఆయన కోసం పని చేసిన వాళ్లు ఈయనకు ఏమీ కారు. ఆయన కోసం పాదయాత్రలు చేసిన వాళ్లు ఏమీ కారు. ఆయన కోసం పనిచేసి గొడ్డలి పోటుకు గురైన వాళ్లు ఏమీ కారు. వైసీపీ పార్టీ పేరులో వైఎస్సార్ లేడు. వై అంటే వై.వి.సుబ్బారెడ్డి, ఎస్ అంటే సాయిరెడ్డి, ఆర్ అంటే రామకృష్ణారెడ్డి అని విమర్శించారు. పదేళ్ల లో రేపల్లెలో అభివృద్ధి జరిగిందా? ఏ వర్గానికి అయినా న్యాయం జరిగిందా? జగన్ ఇక్కడకు వచ్చారట.. హామీలు ఇచ్చారట. చెక్ డ్యాంలు కట్టి లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారట. 100 పడకల ఆసుపత్రి అన్నారట. అక్వా రైతుల కోసం ఆక్వా పార్క్, ఇంటింటికీ కొళాయి కనెక్షన్ ఇస్తామని చెప్పాడట. ఫిషింగ్ హార్బర్ కడతామన్నాడట.. ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చాడా అని ప్రశ్నించారు.

# రాష్ట్రాన్ని మోసగించిన జగన్ అవసరమా?

- హోదా రావాలంటే జగన్ పోవాలి
- పోలవరం, అమరావతి కావాలంటే దిగిపోవాలి
- పామర్రులో పేదల భూములు నొక్కిన వ్యక్తికి ఓటేస్తారా?
- పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి



కృష్ణా జిల్లా పామర్రు, మహానాడు:

రాష్ట్రాన్ని మోసగించిన జగన్ అవసరమా? అని పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కృష్ణా జిల్లా పామర్రులో జరిగిన బహిరంగ సభలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి ప్రసంగించారు. ప్రత్యేక హోదా రావాలన్నా, పోలవరం కట్టాల న్నా, రాజధాని కావాలన్నా ఆయన దిగిపోవాలి...కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. ఐదేళ్లు అధికారమిస్తే ఇవేమీ చేయని ఆయన ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని మోసగించిన జగన్‌ను దించివేయా లని పిలుపునిచ్చారు.

### పామర్రు ప్రబుద్ధుడిని మళ్లీ ఓటేస్తారా?

పామర్రు ఎమ్మెల్యే కృష్ణా నది ఇసుక మొత్తం దోచేశాడట. ఫేక్ డాక్యుమెంట్లు సృష్టిస్తాడట. ప్రభుత్వ భూములు మింగే స్తారట. పేదల భూములు ఎకరాకు రూ.15 లక్షలకు కొన్నాడట. సర్కారుకు రూ.40 లక్షలకు అమ్మాడట. ఈ ప్రబుద్ధుడు మహిళా అధికారులను ఫోన్‌లో అసభ్యకరంగా మాట్లాడుతాడట. ఇంత చేస్తున్నా చర్యలు ఉన్నాయా? మళ్లీ ఆయనకే సీట్ ఇచ్చాడట..మిగిలింది దోచుకో అని చెప్పడానికి.. కనీసం 100 పడకల ఆసుపత్రి అని ఇచ్చిన హామీ నెరవేర్చలేదు. పాములలంక బ్రిడ్జి కడతామని మోసం చేశాడు. రక్షిత తాగునీటి పథకం అని చుక్క తాగునీరు ఇవ్వలేదు. అంతా దోచుకోవడం.... దాచుకోవడం. రాష్ట్రానికి హోదా వచ్చి ఉంటే అభివృద్ధి ఇంకోలా ఉండేది. బీజేపీ మోసం చేసింది. బాబు, జగన్ ఆయన కొంగు పట్టుకుని తిరుగుతున్నారు. మోదీ రాష్ట్రానికి ఏమి ఇచ్చారని పొత్తు పెట్టుకున్నారు? బాబు బీజేపీకి పొత్తు...జగన్ బీజేపీకి తొత్తు అని మండిపడ్డారు. ఒక్క సీటు లేని బీజేపీ రాష్ట్ర రాజకీ యాలను ఏలుతుంది? అని ధ్వజమెత్తారు.

### మళ్లీ అప్పుల్లో నెట్టడానికి సిద్ధమా?

ఆర్టీసీ చార్జీలు ఐదింతలు పెరిగాయి. కరెంట్ చార్జీలు ఏడు సార్లు పెరిగాయి. ఒక చేత్తో ఇవ్వడం...మరో చేత్తో తీసుకోవడం. బటన్ నొక్కడం పెద్దమోసం. మద్యనిషేధం అని మోసం చేశారు. ప్రభుత్వమే కల్తీ మద్యం అమ్ముతుంది. అంతా బూమ్ బూమ్, రాష్ట్రపతి మెడల్స్... జగన్ హామీలు వైన్ షాపుల్లో మాత్రమే కనపడుతున్నాయి. రేషన్ షాపుల్లో 11 సరుకులు వైఎస్సార్ ఇచ్చారు. జగన్ రెండు కూడా ఇవ్వడం లేదు. పెద్ద పెద్ద గడులు కట్టుకున్నారు. ప్రజలకు కనిపించరు. ఎమ్మెల్యేలకే జగన్ దర్శనం లేదు.. ఏదో ఉద్ధరించినట్లు సిద్ధం అంటూ బయలుదేరారు.. దేనికి సిద్ధం జగన్ సార్? మళ్లీ మోసాలు చేయడానికి సిద్ధమా? రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పుల్లో నెట్టడానికి మళ్లీ సిద్ధమా? అంటూ ఎద్దేవా చేశారు.

# ఒట్లేసి చెబుతున్నావ్...నువ్వు చేసిందేమిటి?

- ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్
- సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్

హైదరాబాద్, మహానాడు:

బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ మాట్లాడారు. లోక్ సభ ఎన్నికల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ ప్రజలను అయోమయానికి గురిచేస్తోందని విమ ర్శించారు. దేవుడి పేరు చెప్పి ప్రజలను రాముడితో ముడిపెట్టి బీజేపీ ఓట్లు అడుగుతోందని అంటోంది..రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చేస్తున్నది ఏమిటి? అని ప్రశ్నించారు. హామీలు నెరవేర్చకుండా దేవుడిపై ఒట్లేసి చెబుతున్నావు...ఇదేమి రాజకీయం? అంటూ మండిపడ్డారు.

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మీద వ్యతిరేకతతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మజ్లిస్ పార్టీని పెంచి పోషించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. సికింద్రబాద్ పార్లమెంటులో ఏ పార్టీ గెలిస్తే అదే పార్టీ దేశంలో అధికారంలోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు..అక్కడ గెలిచేది బీజేపీనే...దేశంలో అధికారం చేపట్టేది కూడా బీజేపీనే అని గుర్తుపెట్టుకోవాలని కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందన్నారు. డిపాజిట్ దక్కడమే గగనమన్నారు.

# జగన్ 'పుష్ప'విలాసం

(మొదటిపేజీ తరువాయి..)

ఏర్పాటు చేస్తుందని" మనసులో మాట బయట పెట్టడంతో, స్టీల్‌ప్లాంట్ నేతలు అవాక్కయారట.

గతంలో కూడా జగనన్న విపక్ష నేతగా ఉన్నప్పుడు ఇలానే మాట్లాడారు. 25 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రం మెడలు వంచి, ప్రత్యేక హోదా సాధిస్తానని ప్రచారం చేశారు. తీరా అధికారంలోకి వచ్చాక మాట మార్చారు.

"ఏం చేస్తాం? మన ఖర్మ. మన మద్దతు అవసరం లేకుండా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. మనమేం చేస్తాం. కాబట్టి మనం అయ్యా అని బతిమిలాడుకోవడటమే"అని మీడియాకు చెప్పారు. ఇప్పుడు మళ్లీ జగన్ అదే రికార్డు వేశారు.

అంటే.. దీన్నిబట్టి ఎన్నికల తర్వాత కూడా, బీజేపీతో వైసీపీ బంధం కొనసాగుతుందని జగన్ చెప్పకనే చెప్పినట్లే లెక్క. బీజేపీ ఉన్న ఎన్డీఏ కూటమిలో, టీడీపీ ఇప్పటికే కొన సాగుతోంది. కాబట్టి ఎన్డీయేలో లేని జగన్ సహజంగా అయితే ఆ వ్యాఖ్యలు చేయకూడదు. అలా చేశారంటే.. ఎన్నికల తర్వాత కూడా బీజేపీ-వైసీపీ బంధం కొనసాగు తుందని చెప్పకనే చెప్పినట్లు లెక్క.

ఇది ఎంకిపెళ్లి సుబ్బిచావుకొచ్చినట్లు... సహజంగానే ఏపీ బీజేపీని ఇరుకునపెట్టింది. ఒకవైపు తాము జగన్ సర్కారుపై యుద్ధం చేస్తుంటే, మరోవైపు జగన్ తమ పార్టీ మద్దతుతో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని చేసిన వ్యాఖ్యలు, కమలం కొంపముంచుతుందన్నది సీనియర్ల ఆందోళన. ఒక రకంగా ఇది టీడీపీ-జనసేనను ఆత్మరక్షణలో నెట్టివేసే వ్యాఖ్య లేనని, జగన్ వ్యాఖ్యలను తమ కేంద్ర నాయకత్వం ఖండించ కుండా మౌనంగా ఉండటం, ఇంకా ప్రమాదకరమని తలపట్టుకుంటున్నారు.

'ఇది టీడీపీ-జనసేన ఓట్లు బీజేపీకి బదిలీకావలసిన కీలక సమయం. మేం అసెంబ్లీ, 6 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తున్నాం. అసెంబ్లీని వదిలేస్తే కనీసం 4 ఎంపీ సీట్లయినా గెలవాలి. ఇప్పుడు జగన్ చేసిన వ్యాఖ్యలు, టీడీపీ-జనసేన కార్యకర్తలను ప్రభావితం చేస్తే మా పార్టీ అభ్యర్థుల సంగతేమిటి? వాళ్లు ఓడిపోతే ఎవరికి పరువు తక్కువ? కాబట్టి ఇలాంటి వ్యాఖ్యలపై మా పార్టీ సెంట్రల్ కమిటీ స్పందించాలి. లేకపోతే కూటమి వల్ల ప్రయోజనం ఉండద"ని బీజేపీ సీనియర్ నేత వ్యాఖ్యానించారు.

బీజేపీ కేంద్ర నాయకత్వం దీనిపై స్పష్టత ఇవ్వకపోతే.. రాష్ట్రంలో బీజేపీ పోటీ చేసే ఏ ఒక్క స్థానంలో కూడా, బీజేపీకి టీడీపీ- జనసేన ఓట్లు బదిలీ కావన్న అభిప్రాయం కూటమిలో వ్యక్తమవుతోంది. నిజానికి రాష్ట్ర బీజేపీ ఇన్చార్జి సిద్దార్ధనాథ్‌సింగ్ దీనిపై ప్రకటన గానీ, ట్వీట్ గానీ చేయాల్సి ఉందన్నది బీజేపీ సీనియర్ల అభిప్రాయం.

"సీఎం జగన్ వ్యాఖ్యలు ఖండించకపోతే.. టీడీపీ-జనసేనకు ఓటేసినా ఒకటే, వైసీపీకి ఓటు వేసినా ఒకటే. ఇద్దరూ బీజేపీ గొడుగు కిందనే ఉంటారు కాబట్టి, మళ్లీ ప్రత్యేకించి ఇక్కడ బీజేపీని గెలిపించాల్సిన అవసరం ఏముంది అన్న భావన ప్రజల్లో ఏర్పడితే బీజేపీకి ఏపీ నుంచి ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదని" రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఎలాగూ బీజేపీకి ఏపీలో ఏమీ లేదు కాబట్టి, కొత్తగా వచ్చే నష్టమేమీ లేదని, ఇలాంటి వ్యాఖ్యలు ఖండించకపోవడం వల్ల నష్టపోయేది టీడీపీ-జనసేన మాత్రమేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికే నర్సాపురం ఎంపీ సీటు ర ఘురామకృష్ణం రాజుకు దక్కకుండా జగన్ చక్రం తిప్పారన్న ప్రచారం ఉంది. జగన్ ఒత్తిడితోనే బీజేపీ నాయకత్వం ఆయనకు సీటివ్వలేదన్న చర్చ జరిగిన విషయం తెలిసిందే. ఇన్చార్జి డీజీపీ-సీఎస్‌లను బదిలీ చేయకుండా, ఆయనే చక్రం తిప్పుతున్నారన్న ప్రచారం కూడా జరుగుతోంది.

డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు కేసు జడ్జిమెంటు స్థాయి నుంచి మళ్లీ విచారణ దశకు వెళ్లి, వాయిదాల పర్వం కొన సాగడం వెనక ఏం జరుగుతోందన్న చర్చ కూడా పోలీసు వర్గాల్లో జరుగుతోంది. దీనితో ఈ ప్రచారానికి తెరదించి.. వైసీపీతో తమకు ప్రేమాభిషేకం లేదని నిరూపించుకోవడమే, తమ పార్టీ ముందున్న కర్తవ్యమని బీజేపీ సీనియర్లు స్పష్టం చేస్తున్నారు.

# నిఘా దళపతి విశ్వజిత్

(మొదటిపేజీ తరువాయి..)

కాగా ఈ ఇద్దరు అధికారులపై ఇప్పటివరకూ ఎలాంటి ఆరోపణలు గానీ, పార్టీ ముద్రలుగానీ లేకపోవడం కూడా వారి ఎంపికకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

ముఖ్యంగా రామకృష్ణ అధికారపార్టీ వారి మాట ఖాతరు చేయకపోవడం, ముక్కుసూటిగా పనిచేయడం వల్ల ఆయన అనేకసార్లు బదిలీకి గురయ్యారు.


ఇప్పుడు ఏసీబీలో ఐజీగా పనిచేస్తున్న రామకృష్ణ బెజవాడ సీపీగా నియమితులు కావడంతో, అక్కడి కమిషనరేట్‌లో ఎన్నికలు ప్రశాంతంగా-నిష్పక్షపాతంగా జరిగే అవకాశం ఉందన్న అభిప్రాయం రాజకీయ పార్టీల్లో వ్యక్తమవుతోంది.

# మే 1న ఇళ్ల దగ్గరే
# పెన్షన్ల పంపిణీకి చర్యలు చేపట్టాలి

- గత పొరపాట్లు పునరావృతం కాకుండా చూడండి
- తక్షణమే ప్రభుత్వానికి తగిన ఆదేశాలివ్వండి
- రెండు రోజుల్లో పంపిణీ పూర్తి చేయించాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ అధినేత లేఖ

అమరావతి, మహానాడు

పెన్షన్‌దారులు ఇబ్బందిపడకుండా మే నెల 1వ తేదీనే ఇంటి దగ్గరే పింఛన్ల పంపిణీకి అవసరమై చర్యలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బుధవారం లేఖ రాశారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామస్థాయి ఉద్యోగుల ద్వారా ఇంటివద్దే పెన్షన్ పంపిణీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో ఇంటింటికీ పెన్షన్లు అందించడం సాధ్యమవుతుందని సీఎస్ నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లు ఇదివరకే తెలిపారు. లబ్ధిదారులందరికీ ఇంటి వద్దే పెన్షన్ అందించా లని గతంలో మేము చేసిన విన్నపాన్ని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పక్కనబెట్టింది. గత నెలకు సంబంధించిన పెన్షన్ సొమ్ము 1వ తేదీన రావాల్సి ఉన్నా...3వ తేదీ వరకు ప్రభుత్వం విడుదల చేయలేదు. పింఛన్ల కోసం మూడురోజుల పాటు సచివాలయాల చుట్టూ తిరిగి ఎండదెబ్బకు 33 మంది వృద్ధులు మృతిచెందారు. వారి మరణాలను ప్రభుత్వం రాజకీయ లబ్ధికోసం ప్రతిపక్ష పార్టీలకు ఆపాదించింది. మే నెలకు సంబంధించి పెన్షన్ల పంపిణీలో ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా చూడాలని, రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలివ్వాలని




లేఖలో కోరారు. రాష్ట్రంలో తీవ్రస్థాయిలో ఉష్ణోగ్రతల కారణంగా సచివాలయాల వద్ద వృద్ధులు నిరీక్షిస్తే వారి ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకా శం ఉందన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి లబ్ధిదారుల ఇంటి వద్దకే 1వ తేదీన పెన్షన్ పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని, పంపిణీని రెండురోజుల్లో పూర్తిచేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ జరుగుతుందున్న సమాచారాన్ని లబ్ధిదారులకు ముందే చెప్పాలని కోరారు.

# పేదల బియ్యం...వైసీపీ మాఫియా పరం

- ఆదాయ భద్రత పథకంగా మార్చుకున్నారు
- సీబీఐ, ఈడీల నుంచి తప్పించుకోలేరు
- అవినీతి రాబంధులను జైలుకు పంపుతాం
- బీజేపీ ముఖ్య అధికారప్రతినిధి లంకా దినకర్

మంగళగిరి, మహానాడు

మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం బీజేపీ ముఖ్య అధికారప్రతినిధి లంకా దినకర్, టీడీపీ, జనసేన నాయకులు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. లంకా దినకర్ మాట్లాడుతూ జగన్ కనుసన్నలలో జరిగిన బియ్యం అవినీతి రూ.50 వేల కోట్లు ఉంటుందని అంచనా అని, రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చేసిన అప్పు రూ.32 వేల కోట్లలో సింహ భాగం దోచేశారని ఆయన ఆరోపించారు. 2019 ఎన్నికలలో అధికారంలోకి వస్తే జగన్ పేదలకు సన్న బియ్యం ఇస్తానని చెప్పి ఇప్పుడు పేదల బియ్యం గద్దలాగా తన్నుకుపోతున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో బియ్యం మాఫియా సూత్రధారి జగన్మోహన్ రెడ్డి అయితే... పాత్రదా రులు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, ఇతర వైకాపా నాయ కులేనని పేర్కొన్నారు. ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి రాష్ట్ర బియ్యం మిల్లుల సంఘం అధ్యక్షుడు, సివిల్ సప్లయీస్ కార్పొరేష న్ చైర్మన్ కావడంతో



బియ్యం అవినీతి సులభం అయ్యిందన్నారు. పేదవాడి కడుపు నింపాలని మోదీ గ్యారంటీగా గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తూ ఆహార భద్రత చట్టం కింద సబ్సిడీ ఇస్తుంటే అది వైకాపా నాయకులకు ఆదాయ భద్రత చట్టంగా మార్చుకున్నారని ఆరోపించారు. ఏపీకి 2.67 కోట్ల మందికి నెలకు ఉచితంగా 5 కిలోల బియ్యం కేంద్రం ఇస్తుంది. వైకాపా నాయకులు ఉచిత బియ్యాన్ని రీసైకిల్ చేసి తమ జేబులు నింపుకుంటున్నారన్నారు. పేదల కడుపు కొడుతూ బియ్యాన్ని విదేశాలకు కాకినాడ పోర్ట్ నుంచి అక్రమ ఎగుమతులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కలుగులో దాగిన బియ్యం అవినీతి రాబంధులను జైలుకు పంపడం తథ్యమని హెచ్చరించారు. పేదల బియ్యంతో వైకాపా నాయకుల అక్రమాలపై సీబీఐ, ఈడీ కేసుల నుంచి తప్పించుకోలేర న్నారు. అవినీతి జలగ జగన్‌ను ఒక నెలలో వదిలించు కుందామని పిలుపునిచ్చారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 25, ఏప్రిల్ 2024



## ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందాం

- అధికారంలోకి వచ్చాక అందరికీ న్యాయం
- టీడీపీ యువనేత లోకేష్
- నారా లోకేష్ సమక్షంలో టిడిపిలోకి వలసల పరంపర

**అమరావతి, మహానాడు:**
రాబోయే ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగిస్తుందన్న సంకేతాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా టిడిపిలోకి భారీగా వలసల పరంపర కొనసాగుతోంది. రాజమహేంద్రవరానికి



చెందిన బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఛైర్మన్ వీఏఆర్ కే ప్రసాద్ (అమ్మా ప్రసాద్) లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లి నివాసంలో ప్రసాద్‌కు యువనేత లోకేష్ పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అమ్మా ప్రసాద్ వైసీపీ సోషల్ మీడియాలో క్రియాశీలకంగా పనిచేశారు. వైసీపీ విధానాలు నచ్చక పార్టీకి, తన పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం బిసి సెల్ నగర అధ్యక్షుడు, వడ్డెరసంఘ నేత పల్లపు శివరామకృష్ణ, పాదాల మధు, అబ్దుల్ ఖాన్, అబ్దుల్ ఖాన్, కాటమాల అశోక్, మహమ్మద్ రఫీ




బుధవారం టిడిపిలో చేరారు. వారందరికీ లోకేష్ పసుపుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ... జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు అన్నివర్గాల ప్రజలు కలసి రావాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలసివచ్చే వారందరికీ తెలుగుదేశం పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్తగా వస్తున్న వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు.

## బీజేపీ వస్తే రాజ్యాంగం మార్పు...రిజర్వేషన్ల రద్దు

- ప్రజలు ఓటుహక్కుతో మోదీకి బుద్ధిచెప్పాలి
- ఆయన మహానటుడు... ఎన్టీఆర్,ఏఎన్నార్ కూడా సరిపోరు
- తిరుపతి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చింతామోహన్

**తిరుపతి, మహానాడు:**
ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చింతామోహన్ బుధవారం తిరుపతి నగరంలోని గాలి వీధి, నెహ్రూ నగర్, దాసరి మఠం, యాదవ్ వీధి, గాంధీపురం, సత్యనారాయణపురం ఉప్పొంగి దళితవాడ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తుంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు రద్దవుతాయన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలపై వారు అప్రమ త్తంగా ఉండాలి. ప్రజలు తమ ఓటుహక్కుతో బీజేపీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కేజ్రీవాల్ అరెస్టుతో బీజేపీ పతనం ప్రారంభమైంది. ఆ పార్టీ ప్రతిపక్ష స్థానానికి పరిమితమం కాబోతోంద న్నారు. యాక్షన్‌లో మోదీ ఘనుడు. అక్కినేని నాగేశ్వరరావు, ఎన్.టి.రామారావు కూడా ఆయన కు సరిపోరన్నారు. మేకప్ లేనిదే మోదీ బయటకు రాడు... ఆయన మేకప్ ఖర్చు దినానికి రూ.20 వేలని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు టీడీపీ, వైసీపీ మోదీ, అమిత్ షా జేబులోకి వెళ్లిపోయాయి. రాష్ట్ర ప్రజలు దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని విజ్ఞతతో ఓటేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం. రైతులు పండిరచే పంటలకు మద్దతు ధర కోసం చట్టం చేస్తాం. ప్రతి



నిరుపేద మహిళలకు ఉచితంగా సంవత్సరానికి లక్ష రూపాయలు, ఇంటర్ డిగ్రీ చదివే విద్యార్థులకు 30 వేలు, పీజీ విద్యార్థులకు 40 వేలు స్కాలర్‌షిప్, ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని చెప్పారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు గోపి గౌడ్, శాంతి యాదవ్, తేజోవతి, ముని శోభ, వెంకటేష్ గౌడ్, కడియాల భానుప్రకాష్, షేక్ జావేద్, భాస్కర్, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ముగ్గురు మృతి...ఇద్దరు పరిస్థితి విషమం
- మృతులు ఏలూరు జిల్లా కొయ్యలగూడెం వాసులు
- ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు
- మితిమీరిన వేగమే కారణంగా నిర్ధారణ

**నెల్లూరు జిల్లా కావలి, మహానాడు:**
నెల్లూరు జిల్లా కావలి సమీపంలోని ముసునూరు టోల్‌ప్లాజా దగ్గర బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందారు. ఏలూరు జిల్లా కొయ్యలగూ డెంకు చెందిన జ్యోతి కల్యాణి, రాజీ, కుమార్ కారులో చెన్నైలో




ఇమిటేషన్ గోల్డ్ కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొనడంతో వారు ముగ్గురూ చనిపోయారు. వారితో పాటు కారులో ఉన్న మరో ఇద్దరికి తీవ్రగాయా లయ్యాయి. వారి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న పోలీసుల ప్రమాద స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించా రు. కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. ఈ కారు ఏలూరు వైఎస్సార్ కాలనీకి చెందినదిగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పడుగుపాడులో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఘన స్వాగతం

**కోవూరు, మహానాడు:**
కోవూరు మండలం పడుగుపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని నేతాజీనగర్‌లో బుధవారం టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమెకు నేతాజీనగర్ వాసులు, మహిళలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. ఆ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను స్థానికులు ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమె ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే ఈ సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగన్ పాలనలో చక్కెర కూడా చేదే..

(మొదటిపేజీ తరువాయి..)
గర్వంగా ఉంటుంది. ఓటుకు ఇంకా 18 రోజులే ఉంది...మీరు వేసే ఓటుతో జగన్ రెడ్డిని బంగాళఖాతంలో కలపాలి” అని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మహిళలకు పిలుపు నిచ్చారు.

తనకు సొంత ఆడబిడ్డలు లేరని రాష్ట్రంలోని మహిళలే తన ఇంటి ఆడబిడ్డలు..అక్కచెల్లెమ్మలు అని టీడీపీ అధినేత




చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి ఆడబిడ్డను సొంతకాళ్లపై నిలబెట్టాలన్నదే తన ధ్యేయమన్నారు. ఎప్పుడూ మహిళల పక్ష పాతిగానే ఉంటానని స్పష్టం చేశారు. శ్రీకాకుళంలో బుధవారం నిర్వహించిన మహిళా సదస్సులో చంద్రబాబు ప్రసంగించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.... “ధర్మాన ప్రసాదరావు పేరులోనే అధర్మం ఉంది. ఇచ్చిన మాట మీద నిలబడని వ్యక్తి. టీడీపీ తరపున ఎంపీగా పోటీ చేసిన రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ ను గెలిపించాలి. ఇక్కడున్న ఆడబిడ్డలను చూస్తుంటే పాత రోజులు గుర్తుకొస్తున్నాయి.

### మీ సాధికారతే నా ధ్యేయం

నేనెప్పుడూ కూడా మహిళా పక్షపాతినే. టీడీపీ మీ అందరికీ పుట్టినిల్లు. ఏ కష్టమొచ్చినా మాకు చెప్పుకునే స్వేచ్ఛ మీకు ఉంది. మీ సంక్షేమం, అభివృద్ధి, మీ సాధికారతే నా ధ్యేయం. ఆడబిడ్డలకు చదువు, ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించింది టీడీపీనే. ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించి ఉద్యోగాలు చేసుకునేలా చేశాం. మహిళల కోసం ప్రత్యేకంగా డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలు సొంత కాళ్లమీద నిలబడేలా చేశాం. రూపాయి మీరు పొదుపు చేస్తే దానికి రివాల్వ్యూం ఫండ్ ఇచ్చాను. పసుపు-కుంకుం డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలతో పాటు



మీరు తయారు చేసిన వస్తువులను విక్రయించడానికి డ్వాక్రా బజార్లు పెట్టాం.

### జగన్ పాలనలో ఆదాయం కంటే ఖర్చులు...అప్పులే ఎక్కువ

ఆడబిడ్డలు ఆదాయాన్ని పెంచుకునే విధంగా చేశాం. ఐదేళ్లుగా ఆడబిడ్డలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. అందుకే మీకు అండగా నేనున్నానని భరోసా ఇవ్వడానికి ఈరోజు మీ పెద్ద కొడుకుగా ఇక్కడికి వచ్చాను. ఐదేళ్లుగా మీ జీవితాలు తలకిందులయ్యాయి. జగన్ చెప్పే మాటలకు చేసే చేతలకు పొంతన లేకుండా పోయింది. నా ఆడబిడ్డల జీవితాలతో చెలగాటమాడిన జగన్మోహన్ రెడ్డి ఒక సైకో. ఈ ప్రభుత్వంలో ఆదాయం కంటే ఖర్చులు, అప్పులే ఎక్కువ పెరిగాయి. దానికి కారణం ఒక అసమర్థుడి పరిపాలన. జగన్ పాలనలో నిత్యం మోసాలు, అరాచకాలతో రాష్ట్ర నిండిపోయింది.

### ఇళ్లు తాకట్టు పెట్టే పరిస్థితి రాకూడదు

### మద్య నిషేధం చేస్తానని రేట్లు పెంచారు

సంపూర్ణ మద్య నిషేధం చేస్తానని చెప్పి రేట్లు పెంచాడు. ఒకప్పుడు క్వార్టర్ రూ.60 ఉంటే ఇప్పుడు రూ.200 చేశారు. నాశిరక మద్యం వల్ల లివర్లు పాడవుతున్నాయి. గంజాయి, డ్రగ్స్ తో రాష్ట్రం సర్వనాశనమైంది. ఒక్కసారి గంజాయికి అలవాటయితే మీ బిడ్డలు మీ చేతల్లో ఉండరు. నిత్యావసర సరుకులు కావాలంటే కరెంటుతోనే పని అందుకే కరెంటు ఛార్జీలు పెంచి వాటి బిల్లు కూడా మీ మీద వేస్తారు.

అమ్మఒడి ఇస్తున్నానని చెప్తున్నాడు మొదటి సంవత్సరం రూ.15 వేలు అని చెప్పాడు తర్వాత ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఇస్తానని చెప్పి ఇప్పుడు రూ.13 వేలకు కుదించారు. టీడీపీ ప్రభుత్వంలో తల్లికివందనం ద్వారా ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా ప్రతి బిడ్డకు రూ.15 వేలు ఇచ్చే బాధ్యత నాది. జగన్ రెడ్డి 10 రూపాయలు ఇచ్చి రూ.100 దోచేస్తున్నారు. అందుకే పేదవారు ఇంకా నిరుపేదలవుతున్నారు.

### మహాశక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు

‘మహాశక్తి’ పథకాల ద్వారా మహిళల కోసం నాలుగు కార్యక్రమాలు తీసుకొచ్చా. ప్రతి మహిళకు నెలకి రూ.1500, ఇంట్లో పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15000, ‘దీపం’ పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తాం. తాగడానికి నీళ్లు లేక కలుషితమైన నీళ్లు తాగడం వల్ల కిడ్నీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఇంటికి కుళాయి సౌకర్యం కల్పించి సురక్షితమైన మంచినీళ్లు ఇస్తాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షలకు వడ్డీ లేని రుణాలు ఇస్తాం. జగన్ రెడ్డి ఉత్తుత్తి బటన్ నొక్కి మిమ్మల్ని మోసం చేస్తున్నాడు. రూ.13 లక్షల కోట్లు అప్పు చేశాడు.

### 2 సెంట్లలో ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాది

సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచాలి. పెంచిన ఆదాయాన్ని పేదవాళ్ల కోసం ఖర్చు పెట్టాలి.

సెంటు పట్టాలను రద్దు చేయ్యను...వాటినీ పూర్తి చేస్తాం. ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ రెండు సెంట్ల స్థలం ఇచ్చి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాది. గతంలో మన ప్రభుత్వంలో పేదవారి కోసం టిడ్కో ఇళ్లు నిర్మించాను. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత నేను కట్టించిన ఇళ్లకు రంగులేసుకున్నాడే తప్ప మీకు ఇవ్వలేదు. డబ్బులు కట్టిన వాళ్లకు టిడ్కో ఉచితంగా ఇచ్చే బాధ్యత నాది.

### వృద్ధులకు రూ.4 వేలు...దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్

వైసీపీ ప్రభుత్వం పెన్షన్లతో శవరాజకీయాలు చేస్తోంది. పెన్షన్ రూ.200 నుంచి రూ.2,000కు పెంచి సంక్షేమానికి






టీడీపీ నాంది పలికింది. మన ప్రభుత్వం వచ్చాక ప్రతి నెలా 1వ తేదీన ఇంటి వద్దకే వచ్చి రూ.4000 లు పెన్షన్ ఇస్తాం. ఏప్రిల్,మే, జూన్ నెలలవి కూడా కలిపి పెంచిన పింఛను జూలైలో ఇస్తా. దివ్యాంగులకు రూ.6000 ఇస్తాం. గౌరవ వేత నాన్ని వాలంటీర్లకు రూ.10 వేలకు పెంచుతాం. నరేగా పనుల్లో కూడా స్కామ్ జరుగుతోంది. పేదవాళ్లు జీవనోపాధి కోసం నరేగ పనులు చేసుకుంటారు. ఎండాకాలంలో మామూలు సమయం కంటే 40 శాతం కూలీని మా హయాంలో పెంచాం.

### శ్రీకాకుళం నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు

మత్స్యకారుల కోసం మినీ జెట్టీలు ఏర్పాటు చేస్తా. ఇక్కడ స్టేడియం కట్టిస్తా. పాలకొండ రోడ్డు, ఔటర్ రింగు రోడ్డు నిర్మిస్తాం. శ్రీకాకుళంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పార్కులు సమస్యను పరిష్కరిస్తాం. శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత నాది. రాష్ట్రంలోనే తలసరి ఆదాయం తక్కువ వచ్చే జిల్లా.. ఎక్కువ వలసలు వెళ్లే జిల్లా ఇది. యుద్ధానికి మేము సైతం సిద్ధమని ప్రాణాలు సైతం త్యాగం చేసే ఘనత శ్రీకాకుళం ప్రజలది.

శ్రీకాకుళం జిల్లా అంటే త్యాగాలకు గడ్డ. అన్ని కులాలకు, అన్ని వర్గాలకు, ప్రాంతాలకు న్యాయం చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీది.

ఈ రోజు ఈ కూటమి పార్టీలది కూడా ఒకటే నిర్ణయం రాష్ట్రాన్ని బాగు చేయాలి. అభివృద్ధి చేసి నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. మెగాడిఎస్సీ పైనే తొలి సంతకం పెడతా.

జనం గుండె చప్పుడు
# మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 25, ఏప్రిల్ 2024

# ఎన్ఆర్ఐలను గుంటనక్కలంటారా?

- వేధిస్తూ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తారా?
- ఎంతోమందికి సేవలందిస్తున్న తమపై దుష్ప్రచారమా...
- తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- వైసీపీ తీరుపై ఎన్ఆర్ఐ నేతల నిరసన

మంగళగిరి, మహానాడు:

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఎన్ఆర్ఐలను వేధిస్తూ అవమానిస్తున్న వైసీపీ తీరును నిరసిస్తూ టీడీపీ ఎన్ఆర్ఐ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ సాయి మాట్లాడుతూ సేవా కార్యక్ర మాల్లో బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్న ఎన్ఆర్ఐలను కించపరుస్తారా? అంటూ మండిపడ్డారు. గత రెండు రోజులుగా వైసీపీ నాయకులు తమపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం. దేశ ప్రగతికి, అభ్యున్నతికి, ఆర్థిక ప్రగతికి ఎన్ఆర్ఐలు ఎంతో దోహదపడుతున్నారు. సేవా కార్యక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారు. గుంటనక్కల్లా గ్రామాల్లోకి వచ్చారు అంటూ వైసీపీ నేతలు అవమానించడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. సామాజిక మాధ్య మాల ద్వారా ఎన్ఆర్ఐల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. ఇటువంటి దుష్ప్రచారం చేయడాన్ని మేము ఖండిస్తున్నాం. సామాజిక మీడియాల్లో వైసీపీ నాయకులు చాలా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అబద్ధం ప్లస్ బురద..ఈక్వెల్ టు వైసీపీ పార్టీ అని రుజువు చేసుకున్నారు. ఎన్ఆర్ఐలు అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంటారు. వైసీపీ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా చేసిన సేవల కంటే.. ఎన్ఆర్ఐలు చేసిన సేవా కార్యక్రమాలు ఐదు రెట్లు ఎక్కువ. కొవిడ్ సమయంలో ఆక్సిజన్ సిలెండర్లు సరఫరా చేశాం. కుల మతాలు చూడలేదు. అలాంటి వారిని కించపరిచే మాటలు మాట్లాడుతున్నారు. మేం ఎప్పుడైనా సహాయం చేయడానికి సిద్ధం. తమ మాతృభూమికి సేవ చేయాలని ప్రతి ఎన్ఆర్ఐకి ఉంటుంది. కష్టాలు పడుతున్న వారిని ఆదుకోవడానికి ముందుంటారు. రోడ్ యాక్సిడెంట్లు, జరగరాని విపత్తులు జరిగినప్పుడు స్పందించి సహాయం చేస్తుంటారు. అటు వంటి ఎన్ఆర్ఐలను వైసీపీ నేతలు కించపరచడం భావ్యమా? అంటూ ప్రశ్నించారు. ఇటువంటి భాష మాట్లాడొద్దని వైసీపీ నాయకులకు మనవి చేస్తున్నాం. ఆస్ట్రేలియా, యూరప్ లలోని తెలుగు ప్రజలకు ఎటువంటి కష్టమొచ్చినా సరే ఈ ఐదేళ్లలో చాలా సాయం చేశాం. ఇలాంటి కామెంట్లు ఆపేయాలి... వైసీపీ నాయకులు చేసిన కామెంట్లు వెనక్కి తీసుకుని వెంటనే ఎన్ఆర్ఐ కమిటీకి క్షమాపణ చెప్పాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక అనేక దేశాల నుంచి ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి తీసుకరావ డానికి కృషి చేస్తాం. ఎన్ఆర్ఐల ఆత్మగౌరవాన్ని వైసీపీ నేతలు దెబ్బతీయొద్దు. ఇప్పటిదాక ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన విధానాన్ని ప్రజలకు వివరిస్తాం. వారికి ఎటువంటి ప్రభుత్వం వస్తే బాగుంటుందో వివరిస్తాం. ప్రజలకు సహాయం చేస్తాం. వైసీపీ వ్యవహారం దారుణం. ఎన్ఆర్ఐలను రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టడానికి వైసీపీ అడ్డుపడుతోంది. వైసీపీ చేసే ఇలాంటి కామెంట్లతో వారు వెనక్కి తగ్గే ప్రమాదం ఉంది. దయచేసి వైసీపీ ఈ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.

### ఎవరు ఏ పార్టీకైనా మద్దతిచ్చుకునే స్వేచ్ఛ ఉంది...

ఎన్ఆర్ఐ సతీష్ మాట్లాడుతూ ఎన్నారైలను గుంటనక్కలని మాట్లాడడం తగునా? కించపరచి మాట్లాడటం భావ్యం కాదు. ఎన్ఆర్ఐలు గుంటనక్కలు కాదు దేశ సేవకులు. దేశం, రాష్ట్రం బాగుండాలి, ప్రజలందరూ బాగుండాలని కాంక్షిస్తుంటాం. తామంతా రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనుకుంటాం, చేస్తున్నాం. ఒక కులానికి, మతానికి సంబంధించిన వారం కాదు. వారు వివిధ పార్టీల్లో సానుభూతి పరులుగా ఉంటారు. అన్ని పార్టీల సానుభూతిపరులు ఉన్నట్లే వైసీపీలో, టీడీపీలో కూడా ఉంటారు. మా మనోభావాలు దెబ్బతిన్నందున మేం మీడి యా ముందుకు వచ్చి మాట్లాడాల్సి వచ్చింది. వైసీపీ నాయకులు కనీసం వైసీపీ ఎన్ఆర్ఐ లకన్నా గౌరవమివ్వండి. టీడీపీ ఎన్ఆర్ఐలను కించపరిచి మాట్లాడటాన్ని వైసీపీ ఎన్నారైలు ఖండిరచాలి. ఇటువంటి భాష తమపై వాడొద్దు. రాజకీయాలలో వారి వారి అభిప్రాయాలు వ్యక్తం చేసుకునే హక్కు ఉంటుంది. మాకున్న అభిప్రాయం, మాకున్న అభిమానం వేరు. ప్రతి పార్టీకి ఎన్ఆర్ఐల సపోర్టు ఉంది. ఇప్పటికైనా వైసీపీ మాట్లాడిన భాష వెనక్కి తీసుకోవాలి.

### వైసీపీ నాయకులు రాష్ట్ర ఎన్ఆర్ఐలకు క్షమాపణ చెప్పాలి

ఎన్నారై నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ సాక్షి పత్రికలో తమను గుంటనక్కలనడం భావ్యం కాదు. వైసీపీ నాయకులు వారి భాషను మార్చుకోవాలి. ఐదేళ్లుగా వైసీపీ నాయకుల నోటి నుంచి వచ్చే మాటలు మాధ్యమాల్లో మాత్రమే చూశాం. మీడియాలో విన్నాం. ఇప్పుడు రాష్ట్రానికి వచ్చి ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఎన్ఆర్ఐలను గుంటనక్కల మంద అనడం బాగోలేదు. కొవిడ్ సమయంలో టీచర్లకు, గుడి పూజారులకు గ్రోసరీలు అందించాం. ప్రజలందరూ బాగుండాలని యజ్ఞ యాగాదులు చేశాం. రాష్ట్ర ప్రజలు బాగుండాలని తపన పడ్డాం. వైసీపీ నాయకులకు ధైర్యముంటే గ్రామాలకు రండి ఎవరు గుంట నక్కలో తేల్చుకుం దాం. అనేక బస్ షెల్టర్లు నిర్మించాం. అనేక దేవాలయాలు నిర్మించాం. అనేక వృద్ధాశ్రమా లను ఎన్ఆర్ఐలు కట్టించారు. వాటికి దాతలు విరాళాలిచ్చారు. ఇంతటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఎన్ఆర్ఐలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి.



# దర్శి పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దుతా

- అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా
- మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

ప్రకాశం జిల్లా దర్శి, మహానాడు:

దర్శి పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దుతామని దర్శి టీడీపీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఆమె వాకర్స్‌తో పాటు వాకింగ్ చేశారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. దర్శి చుట్టూ ఉన్న గ్రామాలకు నియోజక వర్గ కేంద్రమైన దర్శి పట్టణానికి సరిపడా అన్ని వసతులు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తా మని, 30 రోజుల తర్వాత ఏర్పడే మన ప్రభుత్వంలో మన దర్శి పట్టణాన్ని అభివృద్ధిలో పరుగు లు పెట్టిస్తామని చెప్పారు. ముఖ్యంగా తాగునీటికి శాశ్వత పరిష్కారం చేసి సాగర్ జలాలతో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును విస్తరించి నెదర్లాండ్ స్కీమును అభివృద్ధి చేసి ప్రతి ఇంటికి కొళాయి ఏర్పాటు చేయించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దర్శి ఓటర్లు చైతన్య వంతమైన ఓటర్లు అని, రాష్ట్రమంతా ఏకపక్షంగా వైసీపీ స్థానిక సంస్థల్లో పోటీ లేకుండా గెలిస్తే దర్శిలో మాత్రం వైసీపీ దాడులకు ఎదురొడ్డి నిలబడ్డారంటే ఎంత చైతన్యవంతులో అర్థమవు తుందన్నారు. నగర పాలక సంస్థ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, సీనియర్ నాయకులు నారపు శెట్టి పాపారావు సహకారంతో దర్శిలో మన ప్రభుత్వం వచ్చాక అన్ని సమస్యలు పరిష్కరించుకుందామని భరోసా ఇచ్చారు. మీ ఆడబిడ్డగా గొట్టిపాటి వారి బిడ్డగా దర్శికి వచ్చాను... మహిళలు, ఉద్యోగస్తులు, వ్యాపార వర్గాలు, చిరు వ్యాపారులు, మేధావులు అందరూ ఆదరించి మన కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి దర్శి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకునేందుకు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఆమె వెంట టీడీపీ నాయకులు ఉన్నారు.

# కురిచేడుకు రహదారి వ్యవస్థను మెరుగుపరుస్తాం

- ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తా
- మీ ఆదరణతో బాధ్యత పెరిగింది
- దర్శి ప్రజల రుణం తీర్చుకుంటా
- టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

కురిచేడు/దర్శి, మహానాడు

కురిచేడు మండలం పడమర గంగవరం, గంగదొనకొండ గ్రామాలలో బుధవారం ఉదయం దర్శి టీడీపీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్గత రోడ్లను పూర్తి చేస్తాం...మండల కేంద్రానికి రహదారి వ్యవస్థను ఏర్పా టు చేస్తామని తెలిపారు. కురిచేడు మండలం గంగదొనకొండ పడమరగంగవరం గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయారు. అవి చూస్తే నాకు అర్థమవుతున్నాయి. అంతర్గత రోడ్లు లేవు, డ్రైన్లు లేవు, తాగునీరు లేదు, సాగునీటి కష్టాలు ఉండనే ఉన్నాయి. మండల కేంద్రానికి రోడ్డు వసతి కూడా లేదంటే గత వైసీపీ ప్రభుత్వం ఎలా నిర్లక్ష్యం చేసిందో అర్థం చేసుకోవచ్చు. నవరత్నాల పేరుతో నవ దోపిడీ చేసి ఒక చేత్తో ఇస్తూ మరో చేత్తో ఆస్తులు లాక్కుంటూ జీవన ప్రమాణాలు కూడా లేకుండా చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యలు తీరుస్తాను. దర్శిలోనే ఉంటాను. నాడి తెలిసిన డాక్టరును... ఇక్కడే ఆసుపత్రి పెట్టి పేద ప్రజలకు



సేవ చేయడమే నా మొదటి ప్రాధాన్యం. రాజకీయమంటే సేవ అని ఆనాడు మా తాతయ్య గొట్టిపాటి హనుమంతరావు మాకు నేర్పారు. అదే బాటలో నాలుగో తరంలో ఉన్న నేను దర్శి ప్రజల రుణం తీర్చుకుంటా. మీ ఆదరణ బాధ్యత మరింత పెంచే విధంగా ఉంది.

నేను రాజకీయాలంటే అక్రమ సంపాదన, అవినీతి కోసం రాలేదు. ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో నియోజకవర్గ నాయకులు, కురిచేడు మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నామా నామినేషన్

ఖమ్మం, మహానాడు:

ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు బుధవారం కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్‌కు నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఉన్నారు.

# గులకరాయితో జగన్ డ్రామా


## మంగళగిరిని నా సొంతం చేసుకుని అహర్నిశలు కష్టపడ్డా


## బాపనయ్య నగర్ రచ్చబండ కార్యక్రమంలో నారా లోకేష్

మంగళగిరి,మహానాడు:


ఎన్నికల్లో లబ్ధి కోసం గులకరాయితో తనను హత్యాయత్నం చేశారంటూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి బాపనయ్య నగర్-హుడా కాలనీలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో యువనేత పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. 2019లో కోడికత్తితో జగన్ రెడ్డే పొడిపించుకుని సానుభూతి డ్రామా ఆడారు. ఇప్పుడు గులకరాయి వేయించుకొని డ్రామా ఆడుతున్నారు. 2014లో తండ్రి శవాన్ని, 2019లో సొంత బాబాయి చంపి నెపం మాపై వేశారు. నేడు సునీతారెడ్డి బయటకు వచ్చి అసలు చెప్పడంతో జగన్నాటకం బయటపడింది. ఒకటో తేదీనే పెన్షన్ ఇవ్వకుండా 32 మంది వృద్ధులను చంపి శవరాజకీయం చేశారు. రూ.200 పెన్షన్ ను రూ.2వేలు చేసింది, రేపు కూటమి ప్రభుత్వం రాగానే రూ.3వేల పెన్షన్ ను రూ.4వేలు చేసేది చంద్రబాబే.











వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి పెన్షన్ తో పాటు అన్ని సంక్షేమ కార్యక్రమాలు ఇంటివద్దనే అందిస్తాం. ఓడిపోయినా మంగళగిరిని నా సొంతం చేసుకుని అహర్నిశలు కష్టపడ్డా. ప్రతిపక్షంలో ఉండి 29 అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. పేదరికం లేని మంగళగిరిగా తీర్చిదిద్దుతా. అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా మంగళగిరి నియోజకవర్గాన్ని మారుస్తా. నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించండి.

### యువనేత దృష్టికి హుడాకాలనీ సమస్యలు

మంగళగిరి బాపనయ్య నగర్-హుడా కాలనీ వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. తలసేమియా వ్యాధితో బాధపడేవారిని ఆదుకోవాలి. ఇళ్లు లేని వారికి నిర్మించి ఇవ్వాలి. బీ-ఫారం పట్టాల్లో నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలు ఇవ్వాలి. షరతులు లేకుండా పెన్షన్ అందించాలి. డ్రైనేజీ, రోడ్డు, తాగునీటి వసతి కల్పించాలి. నీటి వసతి లేని ప్రాంతంలో బోరింగ్ వేయాలి. టిడ్కో ఇళ్లకు రుణం చెల్లింపు భారంగా ఉంది. ముస్లిం మైనార్టీలకు స్మశానానికి స్థలం కేటాయించాలని కోరారు.

లోకేష్ స్పందిస్తూ.. తలసేమియాతో బాధపడేవరాకి క్లినిక్ ఏర్పాటుచేసి ఆదుకుంటాం. నిరుపేదలకు ఇళ్లు నిర్మిస్తాం. బీ-ఫారం పట్టాల్లో నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలు అందజేస్తాం. కోతలు లేకుండా సంక్షేమం అందిస్తాం. ాశ్వత భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు కుళాయి ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 25, ఏప్రిల్ 2024





## లోకేష్ సమక్షంలో 100 మంది టీడీపీలో చేరిక

**అమరావతి, మహానాడు:**

మంగళగిరి సమగ్రాభివృద్ధికి కలిసిరావాలన్న యువనేత నారా లోకేష్ పిలుపునకు పెద్దఎత్తున స్పందన లభిస్తోంది. ఉండవల్లిలోని నివాసంలో యువనేత సమక్షంలో మంగళగిరి నియోజకవర్గానికి చెందిన 100 మంది టీడీపీలో చేరారు.



ఉండవల్లి గ్రామానికి చెందిన శ్రీరామ వాసుదేవ లక్ష్మీ తాయారు ఆధ్వర్యంలో 15 మంది, తాడేపల్లి పట్టణం 12 వ వార్డుకు చెందిన వైసీపీ నేతలు యేమని శివనాగేశ్వరరావు, కొలకలూరు వెంకటరత్నం, మహ్మద్ పఠాన్ ఆధ్వర్యంలో 50 మంది, తాడేపల్లి పట్టణం 20వ వార్డుకు చెందిన షేక్ రాఖీబ్ ఆధ్వర్యంలో 10 మంది, మంగళగిరి రూరల్, కాజా గ్రామానికి చెందిన చిలకలపూడి కిషోర్, మేడా మంగమ్మ ఆధ్వర్యంలో 10 కుటుంబాలు, దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామానికి చెందిన పల్లె నవీన్, నెమలకంటి అనంత్ ఆధ్వర్యంలో 15 మంది టీడీపీలో చేరారు. వీరందరికీ నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ.. మంగళగిరి ప్రజలకు సేవ చేసేందుకు ఇక్కడకు వచ్చానని, పేదరికం లేని మంగళగిరిగా తయారుచేయడమే తన లక్ష్యమన్నారు. దేశంలోనే అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని, అందరూ కలసికట్టుగా పనిచేసే తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## భజనపరుల అత్యుత్సాహం

# జగన్‌కే ప్రమాదం



**విజయవాడ,మహానాడు:**

జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనలో ప్రతి అధికారి సలహాదారుల ఆలోచనలో, సూత్రధారుల ఆలోచనలో తెలియదు కానీ చేటు తెచ్చేది మాత్రం నాయకుడికే. అది పోలీస్ కావచ్చు, రెవెన్యూ కావచ్చు, చిన్నాన్న మర్డర్ కేసు కావచ్చు, కోడి కత్తి డ్రామా కావచ్చు, అమరావతి రైతుల ఆక్రందన కావచ్చు, రాజధాని లేకపోవడం కావచ్చు, నిర్మాణంలో ఉన్న రాజధానిని కొనసాగించకపోవడం కావచ్చు, మీరు చెప్పిన మూడు రాజధానుల ఊసే లేకపోవడం కావచ్చు,

కేంద్రం ఇచ్చిన దళితుల పథకాలు నీరుకార్చడం కావచ్చు, దళితుల శిరో ముండనం కావచ్చు, దళిత బిడ్డలు డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యలు, చీరాలలో ఇసుక దోపిడిని ఆపిన దళితుడిని చంపివేసింది కావచ్చు, వాటి వెనుకున్న నాయకులు పాత్ర కావచ్చు, 30 వేల మంది ఆడపిల్లల అదృశ్యం కావచ్చు, ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి తీసుకున్న అప్పులు కావచ్చు, లెక్కకు మించి రాష్ట్రం నెత్తినేసిన అప్పులు కావచ్చు, నియోజకవర్గాలలో ఎమ్మెల్యేల దౌర్జన్యం కావచ్చు, ఏ ఎమ్మెల్యే కు ఏ ప్రకృతి వనరుంటే ఆ వనరులను దోచుకున్న పరిస్థితి కావచ్చు,మీరు చెప్పిన మద్యపాన నిషేధం అమలు చేయలేకపోవడం కావచ్చు.

మద్యం ధర 60 నుండి ?180 పెంపు కావచ్చు, అది డిజిటల్ కరెన్సీలో లేకపోవడం కావచ్చు, సీపిఎస్‌ను అమలు చేయలేకపోవడం కావచ్చు, ఉద్యోగస్తుల ప్రావిడెంట్ ఫండ్ వాడుకున్న పరిస్థితి కావచ్చు,213 హిందూ దేవాలయాల ధ్వంసం కావచ్చు, హిందూ దేవాలయాల మీద వచ్చిన ఆర్థిక వనరులను ఇతర మతాలకు ఖర్చు పెట్టడం కావచ్చు, సెంటు భూమి కొనుగోలులో ఎమ్మెల్యేలు దోచుకున్న కమిషన్ కావచ్చు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇండ్లు లబ్ధిదారులకు పంచ లేకపోవడం కావచ్చు, కేంద్రం ఇచ్చిన రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోవడం కావచ్చు, ఇసుకను ఒకే కాంట్రాక్టర్కు ఇచ్చి ఆ డబ్బు ప్రభుత్వానికి సరైన లెక్కలోకి రాకపోవడం కావచ్చు.

రాష్ట్ర అభివృద్ధిలో వెనుకపడడం కావచ్చు, పరిశ్రమలు స్థాపించలేకపోవడం కావచ్చు, ఆర్థిక అభివృద్ధిని పెంచలేకపోవడం కావచ్చు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు లేకపోవడం కావచ్చు, మీరు చెప్పిన జాబ్ క్యాలెండర్ అమలు చేయలేకపోవడం కావచ్చు, పోలీసుల అత్యుత్సాహంతో ప్రతిపక్షాల మీద ప్రజల మీద చేస్తున్న అరాచకాలు కావచ్చు, ప్రభుత్వ యంత్రాంగం చట్ట ప్రకారం కాకుండా ఇష్టారీతిన ఎమ్మెల్యేలు చెప్పిన మాటలు విని ప్రజల్ని అష్ట కష్టాలు పెడుతున్న పరిస్థితి కావచ్చు.

క్యాపిటల్ నిర్మాణం ఆపివేయడం కావచ్చు, గజిట్ పబ్లిష్ ప్రకారం రాష్ట్రంలో ఉన్న హౌస్ హోల్డ్స్ ఒక కోటి 48 లక్షలైతే, మీ ప్రభుత్వ లెక్క ప్రకారం వైట్ కార్డు హోల్డర్స్ ఒక కోటి 40 లక్షల మంది ఉండడం కావచ్చు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్క విషయంలో ఫెయిల్ అయిన ప్రభుత్వాన్ని సాగనంపడం లో పై వందిమాగదులదే పాత్ర ఇది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి చాలా చేటు.

అన్ని జిల్లాలలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకం,రవాణా మీద ఎక్కడెక్కడ నిబంధనలకు వ్యతిరేకంగా భారీ యంత్రాలతో త్రవ్వకాలు జరిగాయో నివేదిక ఇవ్వమని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆంధ్రప్రదేశ్ మైనింగ్ శాఖను ఆదేశించి, ఆ నివేదికను హైకోర్టుకు సమర్పించమని ఆదేశిస్తే.. రాష్ట్ర మైనింగ్ శాఖకు చెందిన ఒక్క కృష్ణాజిల్లా మైనింగ్ అధికారి మాత్రమే అక్రమ తవ్వకాలు భారీ యంత్రాలతో చేశారని ఉన్నది ఉన్నట్టుగా, జరిగింది జరిగినట్టుగా రిపోర్ట్ ఇచ్చారు.

ఆ రిపోర్టు గనుక కోర్టుకు చేరితే మిగతా రాష్ట్రంలో ఉన్న దొంగలు అందరూ బయటపడిపోతారని శిక్షలు తప్పవని భయపడి ఆ రిపోర్టు హైకోర్టుకు చేరకుండా చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.మిగతా అందరూ అక్రమ తవ్వకాలు జరగలేదని రిపోర్ట్ ఇచ్చారు. దీనిని బట్టి ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల పెద్దలు చేసిన తప్పులను వీరూ కొన్ని చేస్తూ సంపాదించుకుంటూ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు.

అయితే ఇక్కడ ఇంకొక దౌర్భాగ్యం ఏంటంటే.. తప్పు చేసిన ప్రతి అధికారి తిరిగి జగన్మోహన్ రెడ్డే అధికారంలోకి వస్తే మన తప్పులన్నీ కప్పిపుచ్చుకొని ఎటువంటి విచారణలు, చేసిన తప్పుకు శిక్షలు లేకుండా ఉంటాయని వారి భావన. అందుకే కొన్ని నియోజకవర్గాలలో వారి పరపతిని కూడా ఉపయోగించి వారి బంధువుల ద్వారా వైఎస్సార్సీపీ కి పనిచేస్తున్నారు.

గతంలో చాలా సార్లు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి పెళ్లిళ్ల , భార్యల విషయం మాట్లాడి పెళ్ళాలు పెళ్ళాలని అగౌరవంగా మాట్లాడి ప్రజలలో చులకనైన విషయం ప్రజలు మర్చిపోలేదు. ఏ నాయకుడైనా ఏ నాయకుడి మీదనైనా కూడా అసందర్భ, అనవసర మాటలు మాట్లాడితే ప్రజలు స్వాగతిస్తారనుకోవడం భ్రమ.. వ్యక్తిగత విషయాలను పదేపదే రాజకీయాల్లోకి తీసుకురావడం అనేది ప్రెస్టేషన్ లోకి వచ్చారనిపిస్తుంది.

నాయకుడిచేత లబ్ధి పొందడానికి అధికారం ఉంది కదా అని, ఇష్ట ప్రకారం అధికారులు, అధికార రాజకీయ నాయకులు వ్యవహారాలు చేస్తే.. అది అడ్డం తిరిగి వారికే తగులుతాయని, శిక్షలు తప్పించుకోలేరనే దానికి బోలెడు ఉదాహరణలు ఉన్నాయి. పాపం పండనంతవరకు అందరూ రాజులే . పాపం పండిన తర్వాత అందరూ ఖైదీలే. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న వాళ్ల గురించి ఒకసారి ఆలోచించుకోండి.

ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేటట్లుగా వ్యవహారాలు చేస్తే ప్రజలు సహిస్తారనుకోవడం, తిరిగి వారికే అధికారం కట్ట పెడుతారనుకోవడం, అత్యుత్సాహం ప్రదర్శించడం ప్రజలు సహిస్తారనుకోవడం ప్రజాస్వామ్యానికే చేటు వేచి చూద్దాం ఏమవుతుందో.

- కరణం భాస్కర్

రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు, 7386128877.

## మహిళల కంట కరెంటు చార్జీల కన్నీరు

- ధరలు పెంచి మహిళల ఉసురు తీసుకున్న జగన్
- జగన్ రెడ్డి ఫ్యాన్ రెక్కలు విరచడానికి సిద్ధమైన జనం
- అప్రకటిత కరెంటు కోతలు... అల్లాడుతున్న రైతులు, వృద్ధులు, మహిళలు, ప్రజలు
- బిల్లులు పెంచనని చెప్పి పదిసార్లు పెంచి రకరకాల విద్యుత్ బిల్లుల పేరుతో జగన్ రెడ్డి దోపిడీ
- గత ప్రభుత్వంలో ఉన్న సర్ ఛార్జీలు రూ.560 కోట్లు అయితే రూ.1500 కోట్లను ప్రజల నుండి వసూలు చేసిన జగన్
- తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**మంగళగిరి, మహానాడు:**

ఫ్యాన్ రెక్కలు విరచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని.. జనం ఈరోజు స్విచ్ వేస్తే... జగన్ రెడ్డి ఫ్యాన్ రెక్కలు ఊడి రోడ్డుమీద పడటం ఖాయం అని.. జనాలను మోసం చేసిన దోచుకున్న జగన్ రెడ్డికి నేడు ప్రజలు బుద్ధి చెప్పడానకి సిద్ధంగా ఉన్నారని తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత తెలిపారు. మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు.

మోసాలు దోపిడీలతో అప్రకటిత విద్యుత్ కోతలతో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అంధకార ఆంధ్రప్రదేశ్ గా మార్చాడు. అధికారంలోకి వచ్చే ముందు కరెంట్ బిల్లులు పెంచనని, విద్యుత్ వినియోగదారులను ఆదుకుంటానని.. ఐదేళ్లలో పది సార్లు కరెంటు బిల్లులు పెంచి ప్రజలపై 75 వేల కోట్ల పెనుభారం మోపి దోచుకుని జగన్ రెడ్డి ప్రజలను వంచించాడు.

వర్షాకాలంలో కూడా కరెంట్ కట్ చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టాడు. ఇచ్చిన మాట నెరవేరిస్తే ఓటు వేయమన్న దమ్మున్న మొగోడు జగన్ అంటూ ఓట్లకు వెళ్తున్నారు. ఎన్నో హామీలు ఇచ్చి మాట తప్పిన వ్యక్తి జగన్. ఆయన, ఆయన మంత్రి వర్గం కోట్లు దండుకుని తాడేపల్లి ప్యాలెస్ లో కుమ్మరించుకున్నారు. నేడు కరెంట్ బిల్లులు చూసి ఇంత ఎండలో కూడా జనం వణుకుతున్నారు. జగన్ రెడ్డి అప్రకటిత కోతలతో వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

జగన్ రెడ్డికి దాచుకోవడం దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ.. పేదలను ఆదుకోవడంపై లేదు. రక రకాలు ఛార్జీలతో వచ్చే కరెంట్ బిల్లు ముట్టుకుంటే భయపడే పరిస్థితి వచ్చింది. సర్ ఛార్జీల పేరుతో కరెంట్ బిల్లులు పెంచి, కరెంటు బిల్లులు పేరుతో సంక్షేమ పథకాలు కట్ చేసి మోసం చేసిన మోసగాడు ఈ జగన్ రెడ్డి. గత ప్రభుత్వం నేటి ప్రభుత్వం 2019 - 2024 పరిస్థితులను చూస్తే నాడు 50 యూనిట్లు కరెంట్ వాడితే రూ.52 బిల్లు వచ్చేది. అదే నేడు రూ. 150 బిల్లు వస్తుంది.

గత ప్రభుత్వంలో 150 యూనిట్లు విద్యుత్ వాడితే రూ.400 బిల్లు వచ్చేది. ఇప్పుడు 900 వస్తుంది. టీడీపీ ప్రభుత్వంలో 250 యూనిట్లు వాడితే రూ.1,114 బిల్లు వచ్చేది. నేటి జగన్ రెడ్డి పాలనలో రూ. 2,187 బిల్లు వస్తుంది. 350 యూనిట్లు గత ప్రభుత్వంలో వాడితే రూ. 1950 బిల్లు వస్తే.. నేడు రూ.3,600 కరెంట్ బిల్లు వస్తుంది. ఈ బిల్లులను చూసి ప్రజలు భయపడుతున్నారు. కరెంట్ లేక నిన్నటి వరకు చదువుకునే విద్యర్థులు తీవ్ర ఇబ్బందిపడ్డారు.

టీడీపీ ప్రభుత్వంలో లోఓల్టేజ్‌ను ప్రజలు ఎప్పుడూ చూడలేదు అటువంటిది మళ్లీ లోఓల్టేజ్ సమస్యను జగన్ రెడ్డి తెలుగు ప్రజలకు పరిచయం చేశాడు. జగన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు, విద్యుత్ సంస్కరణలతో లోఓల్టేజ్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. నేను బటన్ నొక్కాను బటన్ నొక్కాను అంటాడు. ఏంటి బటన్ నొక్కేది. పది సార్లు ఛార్జీల పెంపు బటన్ నొక్కడమా.? పేద మధ్య తరగతి కుటుంబాలపై పెనుభారం మోపడమా బటన్ నొక్కడం.

ఈ అప్రకటిత కోతలతో కరెంట్ ఎప్పుడు వచ్చేది తెలియ పొలాల దగ్గర రైతులు పాము కాట్లకు గురై చని



పోయిన పరిస్థితి ఉంది. ఇన్ని రకాల మెసాలకు తెరతీస్తూ ప్రజలను ఉద్ధరిస్తున్నామంటే ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరు. సర్ ఛార్జీలో పేరుతో గత ప్రభుత్వంలోని బిల్లులంటూ మూడింతలు ప్రజలపై భారాలు మోపి దోచుకున్నారు. చంద్రబాబు హయాంలో నాణ్యమైన విద్యుత్ యూనిట్ రూ.2కే ఇస్తే దాన్ని మూడు రెట్లు పెంచి దోచుకున్నారు. గత ప్రభుత్వంలో ఉన్న సర్ ఛార్జీల బిల్లులు రూ. 560 కోట్లు ఉంటే దానికి రూ. 1500 కోట్లు ప్రజలను పీడించి వసూలు చేశారు.

దానితోపాటు స్మార్ట్ మీటర్లు అని చెప్పి ఇఎమ్ఐ పద్ధతిలో చెల్లించాలంటూ వినియోగదారులను తీవ్ర ఇబ్బంది పెట్టారు. ప్రతి పనిలో కూడా లాభం లేకుండా దాచుకోకుండా దోచుకోకుండా చేసే పరిస్థితి జగన్ రెడ్డి ప్రభుత్వంలో లేదు. స్మార్ట్ మీటర్ల కాంట్రాక్ట్ ను సిరిడి సాయి ఎలక్ట్రాన్స్ అయినటు వంటి తన బినామీ కంపెనీకి దోచిపెట్టి దండుకున్నారు. సంక్షేమం పేరుతో పేదల రక్తాని పీల్చుకుని రకరకాల పన్నుల పేరుతో పేదలను పీడించిన వ్యక్తి జగన్ రెడ్డి. ఈ రోజు ఏ ముఖం పెట్టుకు 90 శాతం హామీలు అమలు చేశానని జనంలోకి జగన్ రెడ్డి వస్తాడు.?

ఈ జగన్ రెడ్డి మోసపు మాటలను ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరు. వైసీపీ మేనిఫెస్టో బైబిల్, కురాన్, భగవత్ గీత అన్న జగన్ తన మాట తప్పి మళ్లీ జనాలకు సంక్షేమాన్ని ఇస్తానంటే జనం నమ్మడంలేదు. ఆంధ్రప్రదేశ్ ను అంధకార ఆంధ్ర ప్రదేశ్ మార్చి అప్రకటిత విద్యుత్ కోతలో మహిళలను, ప్రజలను తీవ్ర ఇబ్బంది పెట్టి.. బటన్ నొక్కుతున్నాను బటన్ నొక్కుతున్నానని చెప్పి 130 సార్లు బటన్ నొక్కి 130 సంక్షేమ పథకాలను రద్దు చేశాడు తప్పా పేద, మధ్య తరగతి ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదు.

50 యూనిట్లు వాడితే మూడు నాలుగు వెలు బిల్లులు వేసి సంక్షేమం అని చెప్పి కోవడం సిగ్గు చేటు. ఈరోజు చెబుతున్నారు మీరు గిరగిర తిరుగుతుంది ఫ్యాన్ అని. ఈరోజు స్విచ్ వేస్తే... నీ ఫ్యాన్ రెక్కలు ఊడిపోయి రోడ్డు మీద పడ్డటం ఖాయం... జగన్ ఫ్యాన్ రెక్కలు విరచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మేలో జరిగే సమరంలో వైసీపీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

## ఎన్నికలను నియంత్రించలేం...

- వీవీప్యాట్‌ల కేసులో సుప్రీంకోర్ట్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, మహానాడు:**

వీవీప్యాట్ సిస్టమ్ ద్వారా జనరేట్ అయ్యే అన్ని పేపర్ స్లిప్‌ల సహాయంతో ఈవీఎంలో (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్) పోలైన అన్ని ఓట్లను క్షుణ్ణంగా క్రాస్ వెరిఫికేషన్ చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది.

ఎన్నికలను నియంత్రించే అధికారం తమకు లేదని సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. రాజ్యాంగబద్ధమైన అధికార సంస్థగా ఉన్న ఎన్నికల సంఘం పనితీరును తాము నిర్దేశించలేమని స్పష్టం చేసింది. కేవలం అనుమానం ఆధారంగా వ్యవహరించలేమని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడా బెంచ్ తెలిపింది.

పిటిషనర్‌గా ఉన్న 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' తరఫున సీనియర్ లాయర్ ప్రశాంత్ భూషణ్ వాదించారు. ఆయన లేవనెత్తిన ఆందోళనలపై కోర్టు ఆసక్తికర కీలక వ్యాఖ్యలు చేసింది. "మీరు ముందస్తు ఆలోచన చేస్తున్నట్టయితే ఆ విషయంలో మీకు సాయం చేయలేము. మీ ఆలోచనా విధానాన్ని మార్చేందుకు మేము ఇక్కడ లేము" అని బెంచ్ వ్యాఖ్యానించింది. కాగా వీవీప్యాట్ స్లిప్పుల ద్వారా అన్ని ఓట్లను క్షుణ్ణంగా క్రాస్ వెరిఫికేషన్ చేయాలనే పిటిషన్‌పై తీర్పుని ప్రస్తుతానికి రిజర్వులో



పెడుతున్నట్టుగా సుప్రీంకోర్టు తెలిపింది.

కాగా ఈవీఎంలపై పలు సందేహాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్న పోల్ అయ్యే ప్రతి ఓటును వీవీప్యాట్ పేపర్ స్లిప్‌ల ద్వారా క్రాస్ వేరిఫై చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. కాగా గతంలో విచారణ సందర్భంగా ఈవీఎంలపై ప్రజలకు విశ్వాసం లేదనే అంశాన్ని పిటిషనర్లు లేవనెత్తారు.

యూరోపియన్ దేశాలు తిరిగి బ్యాలెట్ ఓటింగ్ వ్యవస్థకు వెళ్లాయని ప్రస్తావించారు. అయితే భారత్‌లో పరిస్థితులు వేరని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ వాదనలను కొట్టిపారేసింది. కాగా ప్రస్తుతం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యాదృచ్ఛికంగా ఎంపిక చేసిన 5 ఈవీఎంలకు సంబంధించిన వీవీప్యాట్ స్లిప్పులను మాత్రమే క్రాస్ వెరిఫికేషన్ చేస్తున్న విషయం తెలిసిందే..

## టీడీపీ,జనసేన,వైసీపీలకు ఓటేస్తే బీజేపీకి వేసినట్లే

- కాంగ్రెస్ తొలిసంతకం ప్రత్యేక హోదాపైనే..
- ఏఐసీసీ పరిశీలకుడు మనోజ్ చౌహాన్

**విజయవాడ, మహానాడు:**

ఆంధ్రరత్న భవన్‌లో బుధవారం విలేఖరుల సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు మనోజ్ చౌహాన్ మాట్లాడారు. ఈ సమావేశానికి విజయవాడ నగర పార్టీ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు అధ్యక్షత వహించారు. వారితో పాటు ఏఐసీసీ మీడియా కోఆర్డినేటర్లు అనిల్‌కుమార్, సయ్యద్ రఫీ పాల్గొన్నారు. మనోజ్ చౌహాన్ మాట్లాడుతూ విజయవాడ తూర్పునియోజకవర్గం రాణిగారితోటలో పీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి ఎన్నికల ప్రచార సభ గురువారం ఉదయం 10 గంటలకు ఉంటుందన్నారు. టీడీపీ, జనసేన, వైసీపీలకు ఓటేస్తే బీజేపీకి ఓటేసినట్లేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదాపై మొదటి సంతకం ఉంటుందని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని తెలిపారు. పార్లమెంటు అభ్యర్థి వల్లూరు భార్గవ్ మాట్లాడుతూ తాను




లోక్‌సభ అభ్యర్థిగా నామినేషన్ వేశానని తెలిపారు. మాతో పాటు ఏడు నియోజకవర్గాల పార్టీ అభ్యర్థులను కూడా గెలిపించాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షుడు వి.గుర్నాధం, ఏఐసీసీ సభ్యులు మేడా సురేష్, అన్సారీ, పి.నాంచారయ్య, బేగ్, జోసఫ్, సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 25, ఏప్రిల్ 2024

# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఉద్యోగులంతా వినియోగించుకోవాలి

- పోస్టల్ బ్యాలెట్ జారీ ప్రక్రియలో అధికారుల మధ్య ఉన్న సందిగ్ధతను తొలగించిన ఎన్నికల కమిషన్

న్యూఢిల్లీ, మహానాడు:

ఉద్యోగులు ఓటు ఎక్కడ ఓటు ఉన్నా సరే, వారు పనిచేస్తున్న ప్రాంతంలో సంబంధిత జిల్లా ఎన్నికల అధికారి ఏర్పాటు చేసే ఫేసిలిటేషన్ సెంటర్ లో ఓటు వేసేలా సౌకర్యం.

ఉద్యోగులు ఓటు హక్కును కోల్పోకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించాలి.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ను వినియోగంపై 20వ తేదీన స్పష్టమైన మార్గదర్శకాలు జారి చేశారు.

ఎన్నికల విధులకు కేటాయింప బడిన ఉద్యోగులందరూ వారి వారి ఎన్నికల రిటర్నింగ్ అధికారి పరిధిలో జిల్లా ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషణ్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం-12 పూర్తీ చేసి సమర్పిస్తే, తదుపరి వారికి ఫెలిసిలిటేషన్ సెంటర్ లో ఓటు వేసుకునే వెసులుబాటు కల్పించింది.

ఇప్పటివరకు కొంతమంది అధికారుల మధ్య ఉన్న ప్రధానమైన సందిగ్ధత అంటే "ఉద్యోగులు ఎక్కడ ఓటు ఉన్నా సరే, వారు పనిచేస్తున్న ప్రాంతంలో వారి వారి ఎన్నికల రిటర్నింగ్ అధికారి పరిధిలో జిల్లా ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషణ్ సెంటర్ నందు ఓటు వేసేలా సౌకర్యం కల్పిస్తూ




స్పష్టమైన ఆదేశాలు జారీ

ఈ నెల 26 వ తేదీ పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులకు చివరి తేదీ కాగా, మే మొదటి వారంలో వారి వారి పోస్టల్ బ్యాలెట్ ఓటును ఫెసిలిటేషన్ సెంటర్ లో వినియోగించుకునే అవకాశం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకొని లిఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది ఎవ్వరూ వారి ఓటుహక్కును వృదాచేసుకోకుండా ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి



# రాహుల్, ఓవైసీలది ఔరంగజేబు స్కూల్...

- హైదరాబాద్‌లో బీజేపీ గెలుపు ఖాయం
- సొంతపార్టీ మహిళకు రక్షణ లేదు..
- ప్రజలకు ఏం న్యాయం చేస్తావు..రాహుల్?
- బీఆర్ఎస్ ఢిల్లీ దోపిడీలోనూ కింగే
- కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్

హైదరాబాద్, మహానాడు:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమా వేశంలో కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ మాట్లాడారు. రాహుల్ గాంధీ మా పార్టీ మహిళా నేత చేతిలో ఓడిపోయారు. అలాగే అసదుద్దీన్ ఓవైసీ కూడా హైదరాబాద్‌లో మా పార్టీ మహిళా అభ్యర్థి చేతిలో ఓడిపోవడం ఖాయం. అసదుద్దీన్ 5 నిమిషాలు టైమిస్తే చాలం టారు.. అక్బరుద్దీన్ గోవులను కోసుకుని తినండని మాట్లాడుతారు. మరి ఓవైసీ బ్రదర్స్ వ్యాఖ్యలపై రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ ఎందుకు మాట్లాడటం లేదు? అని ప్రశ్నించా రు. కాంగ్రెస్ అంబేద్కర్‌కు భారతరత్న కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు రిజర్వేషన్లపై బిల్లు ఎందుకు పెట్టలేదో సమాధానం చెప్పాలి. లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌తో సహా నిందితులంతా జైలుకెళ్లారు. మద్యం కుంభకోణం కేసులో కవిత నిర్దోషి అయితే బెయిల్ ఎందుకు రాలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణలో దోచుకు న్నది చాలదన్నట్లు ఢిల్లీకి వెళ్లి దోపిడీకి పాల్పడ్డారు. రాహుల్ గాంధీ, ఓవైసీ ఇద్దరూ ఔరంగ జేబు స్కూల్‌కు చెందిన వారే. కర్ణాటకలో సొంత పార్టీ కార్పొరేటర్ అయిన ఓ ఆడబిడ్డకు న్యాయం చేయలేని రాహుల్ సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తారు? అని మండిప డ్డారు. మహిళల సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరేంటో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో హిందూ మహిళల మీద దాడులు జరుగుతుంటే చూస్తూ ఉందే తప్ప చర్యలు తీసుకోలేదు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూసే పార్టీలతో కాంగ్రెస్ జత కట్టింది. అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డ కాంగ్రెస్ చేతిలో దేశం ఎలా భద్రంగా ఉంటుంది? కాంగ్రెస్ సనాతన ధర్మాన్ని నాశనం చేయాలని చూస్తోంది. అనేక హామీలతో ప్రజలను మభ్యపెట్టింది.

తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫల మైంది. రానున్న ఎన్నికల్లో వయనాడ్‌లో రాహుల్ గాంధీ ఓడిపోబోతున్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ 40 సీట్లలో గెలవడానికే తిప్పలు పడుతోంది. గత 60 ఏళ్లలో కాంగ్రెస్ చేసిన దానికంటే నరేంద్ర మోదీ పాలనలో అనేక రెట్ల అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు.

# ముస్లిం రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

**అమిత్ షా ప్రకటనపై నీ వైఖరేంటి చంద్రబాబూ?**

**ఆ పార్టీకి వారి ఓట్లు అడిగే అర్హత లేదు**

**వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషా**

విజయవాడ, మహానాడు:

బీజేపీ అగ్రనేత అమిత్ షా ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న వ్యాఖ్యలపై వైసీపీ మైనార్టీ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ ఖాదర్‌బాషా ఒక ప్రకటనలో మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఇటీవలే అమిత్ షా వ్యాఖ్యలపై చంద్రబాబు వైఖరి ఏంటో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముస్లింల రిజర్వేషన్ రద్దు ప్రకటించిన బీజేపీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు కొందరు పెయిడ్ ఆర్టిస్టుల ద్వారా ముస్లిం ఓట్ల కోసం కుట్రలు.. మోసాలు చేస్తున్నారని విమర్శించారు. ముస్లిం ఓట్ల కోసం బీజేపీ, మోదీ ఫొటో లేకుండా పాంప్లెట్లు తయారు చేసి మోసం చేస్తున్నారన్నారు. చంద్రబాబుకు దమ్ముంటే ముస్లిం రిజర్వేషన్ల రద్దుపై బీజేపీతో మాట్లాడాలని లేదంటే.. పొత్తులో ఉన్న బీజేపీపై నిర్ణయం తీసుకున్నాక మాత్రమే ముస్లిం ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు

# ఉత్తరాంధ్ర ద్రోహి జగన్

- అయోధ్యలో రామాలయం కడితే నెల్లిమర్లలో రాముడి తల తీసేశారు
- భోగాపురం విమానాశ్రయాన్ని 2025 నాటికి పూర్తి చేస్తాం
- ఇండస్ట్రీయల్ హబ్ గా నెల్లిమర్ల
- ఉత్తరాంధ్రలో ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశావా?
- కూటమికి ఓటు జగన్ గుండెలకు గుచ్చుకోవాలి
- రోజురోజుకు పెరుగుతున్న బూటకపు గులకరాయి దెబ్బ
- నెల్లిమర్ల ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు గారు

నెల్లిమర్ల ,

జగన్ సభలకు రావాలంటే రూ.500 నోటు, క్వార్టర్ బాటిల్ ఇస్తున్నా జనం రాని పరిస్థతి. అయోధ్యలో రామాలయం కడితే నెల్లిమర్లలో రాముడి తల తీసేశారు. 160 దేవాలయాలపై విధ్వంసాలు, విగ్రహాలు ధ్వంసాలు జరిగాయి. సీఎంని ప్రశ్నిస్తే పోలీసులు గోడలు దూకి మరి వచ్చి అరెస్ట్ చేశారు. అదే రాముడి తల తీసేస్తే ప్రశ్నించినందుకు నా మీద కేసు బనాయించారు. ఉత్తరాంధ్రకు ఒక్క ప్రాజెక్టు, ఒక్క సాగు నీటి ప్రాజెక్టు పూర్తి చేశారా, ఒక్కరికి ఉద్యోగం ఇవ్వలేదు, ఒక్క ఆడబిడ్డకు న్యాయం చేశావా అని సైకో జగన్ కి సవాల్ విసురుతున్నాను.

## భోగాపురం విమానాశ్రాయాన్ని పూర్తి చేస్తాం

నేను ఉంటే ఈపాటికే ఉత్తరాంధ్రాకు భోగాపురం ఎయిర్ పోర్టు వచ్చేది. కాని ఇప్పటికే రాలేదు. 2,750 ఎకరాలతో భూసమీరణ చేసి శంకుస్థాపన చేస్తే జగన్ వచ్చాక దానికి మళ్లా శంకుస్థాపన చేస్తాడు గాని పని మాత్రం పూర్తి చేయరు. ఈ నియోజకవర్గంలో 2025 నాటికి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టును పూర్తి చేస్తాను. విమానాశ్రయం వస్తే పరిశ్రమలు వచ్చి ఉద్యోగాలు వస్తాయి. పోలవరం పూర్తి కావాలి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి కావాలి. కాని జగన్ దుర్మార్గుడు వచ్చి అన్నింటిని నాశనం చేశారు.

## ప్రజల కోసం పని చేస్తున్న పవన్ ఎక్కడ? శవాలతో రాజకీయం చేసే జగన్ ఎక్కడ?

జగన్ అహంకారంతో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. ప్రతి ఒక్కరు ఆయన కింద బానిసలుగా బ్రతకాలా? ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం వచ్చిన వ్యక్తి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఆయన సినిమాలు తీసుకుంటే విలాశవంతగా ఉండేవారు కాని ప్రజల కోసం ఆయన ముందుకు వచ్చారు. జగన్ కు పవన్



కళ్యాణ్ కు చాలా తేడా ఉంది. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్ష కోట్లు సంపాదించిన జగన్ ఎక్కడ? పవన్ కళ్యాణ్ ఎక్కడ? జగన్ కి అడ్డం వస్తే దేన్ని వదిలిపెట్టడం. కాని మేమిద్దం మాత్రం జగన్ ను చిత్తు చిత్తు ఓడిస్తామని నెల్లిమర్ల సభలో శపధం చేస్తున్నాను.

కనపడని గులకరాయి దెబ్బ 13వ తేదీ వరకు ఉంటుంది






జగన్ లాంటి బంధిపోట్లను ఓడించాలంటే మంచి వాళ్లందరూ, ప్రజలందరూ ఒకటవ్వాలి. 2014లో తండ్రి శవరాజకీయంతో వచ్చాడు, 2019లో బాబాయ్ ని హత్య చేసి శవరాజకీయాలు చేశాడు. ఇప్పుడు గులకరాయి డ్రామాతో మళ్లీ వస్తున్నాడు. కనపడని గులకరాయితో జగన్ కి దెబ్బ తగిలిందంటా? రోజు రోజుకు దెబ్బ పెరుగుతూనే ఉంది. 13 వ తేదీ సాయంత్రం వరకు దెబ్బ అలానే ఉంటుంది.

## ఒక ప్రాంతానికి ఒక చిన్న పరిశ్రమను తెచ్చాను అని జగన్ బస్సు యాత్రలో చెప్పారా?

ఉత్తరాంధ్ర ద్రోహి జగన్ రెడ్డి. ఇడపుల పాయ నుంచి జగన్ యాత్ర సాగించి ఇంత వరకు ఈ ప్రాంతానికి ఈ మంచి చేశాను, ఈ ప్రజలకు ఇది చేశాను అని ఎక్కడా చెప్పని పరిస్థితి. ఒక్క చిన్న పరిశ్రమ, ఒక చిన్న ప్రాజెక్టు, ఒక ఊర్లో కట్టాడా అని



అడుగుతున్నాను. అడవులు, కాల్వల్లో, శ్మశానాల్లో ఇళ్ల పేరుతో గూడులు కట్టారు. విశాఖలో రూ.500 కోట్లతో విలాశవంతమైన బంగ్లా కట్టుకొని పేదలకు మాత్రం సెంటు భూమి ఇస్తున్నారు.

## సైకో పోవాలి రాష్ట్రం బాగుపడాలి

ప్రజల ఆదాయం పెరగలేదు. ప్రజల ఖర్చులు పెరిగాయి. జీవన ప్రమాణాలు తగ్గిపోయాయి దీనికి కారణం అసమర్ధుడు, అవినీతి పరుడు, చేతగాని పాలన. అభివృద్ధి అంటే సంపద సృష్టించాలి ఆదాయం పెంచాలి, ఉద్యోగాలు ఇవ్వాలి. మూడు పార్టీలు కలిసింది మాకోసం కాదు, ముగ్గురం త్యాగం చేశాం. కేవలం రాష్ట్రం బాగు కోసం కలిశాం. సైకో పోవాలి రాష్ట్రం బాగుపడాలి. అభిమానం ఉంటేనే చాలదు ఓటు రూపంలో చూపించాలి. 175 కి 175 సీట్లు, 25కి 25 సీట్లు రావాలని జగన్ అంటున్నారు. కాని అవ్వన్ని వచ్చేది కూటమికే. వై నాట్ పులివెందుల అని అడుగుతున్నాం. పులివెందల్లో ఓ మొఖం పెట్టుకొని జగన్ ఓటు అడుగుతాడు. జగన్ రుషికొండ ను మింగేసిన ఆదర్శంగా తీసుకుంటే ఈ ప్రాంతం ఎమ్మెల్యే అప్పలనాయుడు నియోజకవర్గంలోని కొండలన్నింటని మింగేశాడు. పూసపాటి రేగి మండలంలో విచ్చల విడిగా కొండను దోచేశారు.

## ఇండస్ట్రీయల్ హబ్‌గా నెల్లిమర్ల

ఈ ప్రాంతపు సమస్యలన్నింటిని మేం పరిష్కరిస్తాం. మాధవికి ఓటు వేస్తే బంగార్రాజు సంగతి మేం చూసుకుంటాం. త్యాగాలు చేసిన నాయకులను గుర్తుంచుకుంటాం. టిడిపి, జనసేన, బీజేపీలో ఎవరికి సీట్లు రాని వాళ్లను ప్రభుత్వంలో భాగస్వామ్యులం చేస్తాం. నదుల అనుసంధానం చేసి పోలవరం పూర్తి చేసి ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తి చేసే బాధ్యత మాది. తారక రామతీర్ధ సాగర్ ప్రాజెక్టును ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించాను, ఇప్పుడు మళ్లీ మేమే పూర్తి చేసే బాధ్యత



మాది. భోగాపురం ఎయిర్ పోర్టుతో పాటు రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ హబ్ గా నెల్లిమర్లను తీర్చిదిద్దుతాం. హుద్ హుద్ తుఫాను బాధితులకు న్యాయం చేస్తాం.

## కూటమికి ఓటు జగన్ గుండెలకు గుచ్చుకోవాలి

యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. మొదటి సంతకం డిఎస్సీ మీదే పెడతాం. ప్రతి ఆడబిడ్డకు రూ.1,500 చొప్పున నెలకు ఇస్తాం. ప్రతి రైతుకు రూ.20వేలు ఏడాదికి ఇస్తాం. తల్లికి వందనం పేరుతో విద్యార్ధికి రూ.15వేలు ఇస్తాం. 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు, డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు జీరో పర్మంట్ వడ్డీతో వడ్డీలేని రుణాలు ఇస్తాం. పెంచిన పింఛన్ రూ.4వేలు ఏప్రిల్ నుంచి ఇంటి వద్దే ఇస్తాం. ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. ఎన్నికల రోజున పోలింగ్ బూత్ దద్దరిల్లాలి. ఒక బటన్ గాజు గ్లాస్, సైకిల్, కమలం పైకి వేయాలి. అది జగన్ గుండెలకు గుచ్చుకోవాలి. అప్పలనాయుడుకు ఓటు వేసి ఒక సామాన్య కార్యకర్తను ఢిల్లీకి పంపించాలి. హలో ఏపీ బై బై జగన్.




జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
7
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 25, ఏప్రిల్ 2024




## కోలాహలంగా నాదెండ్ల మనోహర్ నామినేషన్

- తరలివచ్చిన కూటమి శ్రేణులు
- రాష్ట్ర ప్రయోజనాల కోసం గెలిపించాలని విజ్ఞప్తి

**గుంటూరు జిల్లా తెనాలి, మహానాడు:**
తెనాలి నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ నామినేషన్ ప్రక్రియ బుధవారం కోలాహలంగా సాగింది. ఉదయం స్థానిక లింగారావు సెంటర్ నుంచి ర్యాలీ రజకచెరువు, గాంధీ చౌక్, శివాజీ చౌక్‌ల మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంది. మేళతాళాలు, తప్పెట్లు, డీజేలు, కార్యకర్తల నినాదాలతో హోరెత్తించారు. మార్గమధ్యలో తెనాలి మండలం సోమసుందరపాలెం గ్రామ సర్పంచ్ వాకా శ్రీనివాసరావు, 31వ వార్డు కౌన్సిలర్ మానస రెడ్డి తమ అనుచరులతో మనోహర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, బీజేపీ రాష్ట్ర నాయకుడు పాటిబండ్ల రామకృష్ణ, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదే వెంకటేశ్వరరా వులతో మనోహర్ ర్యాలీలో ముందుకు సాగారు. అనంతరం ఆలపాటి రాజేంద్రప్రసాద్, మనోహర్ సతీమణి డాక్టర్ మనోహరం, బీజేపీ నాయకులు కటారి వాసుదేవనాయుడు, జనసేన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు.

### రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమి

ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు త్వరలో మంచి ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. సంక్షేమం అభివృద్ధి, విలువలతో కూడిన రాజకీయాలు చేసేం దుకు కూటమి ఏర్పడిరదన్నారు. ఐదేళ్ల కాలంలో ప్రభుత్వం రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేసిం దని విమర్శించారు.

భావితరాల భవిష్యత్తు కోసం కూటమికి ప్రజలందరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెనాలిలో ఉమ్మడి అభ్యర్థి మనోహర్ గెలుపు తథ్యమని, మెజారిటీ అనేది ప్రతిపక్షాలే చెప్పాలన్నారు. నామినేషన్‌కు వేలాదిమంది స్వచ్ఛందంగా తరలిరావడమే విజయానికి సంకేతమన్నారు.

## అరాచకం కావాలా...అభివృద్ధి కావాలా?

- ఐదేళ్ల విధ్వంసానికి ముగింపు పలుకుదాం
- సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణే కూటమి అజెండా
- సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

**పల్నాడు జిల్లా సత్తెనపల్లి, మహానాడు:**
ఐదేళ్ల ప్రభుత్వంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారా యణ అన్నారు. సత్తెనపల్లి పట్టణం 31వ వార్డులో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

ముందుగా కార్యసిద్ధి ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచారంలో బాణసంచా, తప్పెట్లతో ఘన స్వాగతం పలికారు. ప్రతి వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి వివరించారు. అన్ని వర్గాలను మోసం చేసిన జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏ ఊరికి వెళ్లినా వైసీపీ పాలనలో ఐదేళ్ల విధ్వంసం కనిపిస్తుంది. జగన్ నోటి నుంచి వచ్చే అసత్యాలు, బూటకపు ప్రసంగాలని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు లక్షల కోట్లు రూపాయలు దారి మళ్లించారు. తెలుగుదేశం పార్టీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారు. సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హత జగన్ రెడ్డికి లేదన్నారు. రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదు.

2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్సే. జగన్‌కు రాజకీయంగా



చివరి ఛాన్స్ అన్నారు. ఎవరిది అభివృద్ధి పాలనో, ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసు. కూటమి మేనిఫెస్టోను గడపగడపకు తీసుకువెళ్లి మన ప్రభుత్వం వస్తే ఏమి అభివృద్ధి చేస్తామో వివరించాలని సూచించారు.

## గుంటూరు పశ్చిమలో వైసీపీకి భారీ షాక్

- గంపగుత్తగా టీడీపీలోకి భారీగా చేరికలు
- డివిజన్లలో ఆ పార్టీపై తీవ్ర వ్యతిరేకత

**గుంటూరు, మహానాడు:**
గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు జరుగుతు న్నాయి. తాజాగా బుధవారం గుంటూరు నల్లచెరువుకు చెందిన వైసీపీ మహిళా నాయకురాలు షేక్ షంషున్ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి గుంటూరు పశ్చిమ నియో జకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి కండువాలు కప్పి ఆహ్వానించారు.

25వ డివిజన్ ఆదర్శ్ నగర్‌లో డివిజన్ అధ్యక్షుడు గాలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైసీపీ నుంచి సుమారు 256 మంది తెలుగుదేశం పార్టీలో చేరగా ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి కండువాలు కప్పి ఆహ్వానించారు. 30వ డివిజన్



లోనూ వైసీపీకి షాక్ తగిలింది. ఆ డివిజన్‌లో వైసీపీ నేతలు టీడీపీ అధ్యక్షుడు కురంగి శ్రీని వాస్, పేరం అనిత ఆధ్వర్యంలో గల్లా మాధవి సమక్షంలో పార్టీలో చేరారు.

## చిలకలూరిపేట విజయాన్ని చంద్రబాబుకు కానుకగా ఇస్తా...

- టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు
- అధినేత చేతుల మీదుగా బీ ఫారం

**చిలకలూరిపేట, మహానాడు:**
చిలకలూరిపేట నియోజకవర్గంలో భారీ మెజార్టీతో విజయం సాధించి అధినేత చంద్రబాబుకు కానుకగా ఇచ్చి తీరతామని టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం కూటమి విజయానికి చేరువుగా వెళుతుంటే, ముఖ్యమంత్రి జగన్ ప్రతి అడుగు పరాజయం, పరాభవం వైపే పడుతోందని ఆయన ఎద్దేవా చేశారు. గత ఆదివారం అనివార్య కారణాల వల్ల ఆయన బీ ఫారం అందుకోలేదు. బుధవారం శ్రీకాకుళంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు చేతులమీదుగా ఆయన బీఫారం అందుకున్నారు. ఈ సందర్భంగా విజయీభవ అంటూ ప్రత్తిపాటిని అభినందించిన చంద్రబాబు దిగ్విజయంగా గెలిచి రావాలని సూచించారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తు, ప్రజలకే జీవన్మరణ సమస్య అన్నారు. పొరపాటున మళ్లీ గెలిస్తే రాష్ట్రాన్ని టోకుగా అమ్మకానికి




పెట్టడా నికి కూడా వెనకాడడని, జగన్ గ్యాంగ్ నుంచి ఏపీని, ఏపీ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.



మాచర్ల టీడీపీ అభ్యర్థిగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా పట్టణంలోని రింగ్ రోడ్ సెంటర్ నుంచి రిటర్నింగ్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ జరగ్గా నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ఆయన వెంట ఉన్నారు.





బాపట్ల జిల్లా రేపల్లె: ఆర్డీవో కార్యాలయంలో రేపల్లె టీడీపీ అభ్యర్థిగా అనగాని సత్యప్రసాద్ బుధవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భారీ ర్యాలీగా బయలుదేరారు.



## పసుపుమయంగా వినుకొండ

- టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు నామినేషన్

**వినుకొండ, మహానాడు:**
వినుకొండ టీడీపీ అభ్యర్థిగా జి.వి.ఆంజనేయులు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. కరెంట్ ఆఫీస్ దగ్గర నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీ కార్యక్ర మంలో అడుగడుగునా పార్టీ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి అభ్యర్థి కన్నా



లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన పార్టీ సమన్వయకర్త ఇన్‌చార్జ్ కొంజేటి నాగశ్రీను, ఉమ్మడి జిల్లా జనసేన కోఆర్డినేటర్ నిశ్శంకర శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మేడం రమేష్, నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివ ప్రసాద్‌రావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 25, ఏప్రిల్ 2024



# బిసిలను అవమానిస్తే జైలుకు!

- తప్పుడు ప్రచారాన్ని క్రైస్తవ సోదరులు నమ్మొద్దు
- పరదాలు కట్టుకుని తిరగను...చెప్పినవన్నీ చేస్తా
- రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్
- చినకాకానిలో లోకేష్‌కు స్థానికుల బ్రహ్మరథం

మంగళగిరి,

జగన్ ప్రభుత్వం బిసిలు, బిసిల బిడ్డలను దుర్మార్గంగా పొట్టనబెట్టుకుంటోంది, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిసిలను అవమానిస్తే జైలుకు పంపుతాం, ఇందుకోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి రూరల్ చినకాకాని, యర్రబాలెం, తాడేపల్లి రూరల్ సీతానగరం గ్రామాల్లో జరిగిన రచ్చబండ సభల్లో లోకేష్ పాల్గొన్నారు.

చినకాకానిలో స్థానిక ప్రజలు యువనేతకు బ్రహ్మరథం పట్టారు. గ్రామంలోకి రాగానే హారతులు పడుతూ, పసుపు కాగితాలు విరజిమ్ముతూ ఘనస్వాగతం పలికారు. స్థానికుల జయజయధ్వానాల నడుమ లోకేష్ సెయింట్ జోసఫ్ చర్చిని



సందర్శించారు. అక్కడ ఫాదర్ జోజయ్య యువనేతను ఆశీర్వదిస్తూ ప్రార్ధనలు చేశారు.

అనంతరం రచ్చబండ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిసిలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. 26వేలమంది బిసిలపై తప్పుడు కేసులు బనాయించారు. రేపల్లెలో అక్కను అవమానించిన వైసిపి కిరాతకుడ్ని ప్రశ్నించినందుకు అమర్ నాథ్ గౌడ్ ను పెట్రోలుపోసి తగులబెట్టారు. బిసిలకు రక్షణ చట్టం తేవాలనే ఆరోజే నిర్ణయించాం. బిసిల సంక్షేమానికి చంద్రబాబు బిసి డిక్లరేషన్ ప్రకటించారు. 50సంవత్సరాలు నిండిన బిసిలకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తాం. బిసి కాలనీలకు సబ్ ప్లాన్ ద్వారా నిధులు కేటాయిస్తాం.

## క్రైస్తవ సోదరులను గుండెల్లో పెట్టుకుంటాం

రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే బిజెపితో పొత్తుపెట్టుకున్నాం. కూటమి ప్రభుత్వం వస్తే క్రైస్తవులను ఇబ్బందులు పెడతామని వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు. క్రైస్తవ సోదరులను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటాం. 2014లో బిజెపితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసినా క్రైస్తవులకు ఎటువంటి సమస్యలు తలెత్తలేదు. క్రిస్మస్ కానుకలు, పాస్టర్లకు గౌరవవేతనం, చర్చిలకు అభివృద్ధికి నిధులు ఇచ్చాం. తెలుగుదేశం పార్టీకి కులం, మతం, ప్రాంతీయ భేదాలు లేవు. తెలుగువారి శ్రేయస్సే టిడిపి ధ్యేయం.

మతాలమధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలన్న జగన్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు. టిడిపిపై విషం చిమ్ముతున్న కాపు ముసుగు నేతలు రిజర్వేషన్లపై జగన్ ను ఎందుకు ప్రశ్నించలేదు, వైసిపి అధికారంలోకి వచ్చాక గతంలో మేం ఇచ్చిన నిధుల్లో 10శాతం కూడా కాపులకు ఇవ్వలేదు. నేను మరో 40ఏళ్లు రాజకీయాల్లో ఉంటా, పరదాలు కట్టుకొని తిరగాలని లేదు, తాను చెప్పిన పనులన్నీ చేసి మంగళగిరి రూపురేఖలు మారుస్తానని లోకేష్ చెప్పారు.

2019లో ఓటమి నాలో కసి పెంచింది, అప్పటినుంచి ప్రజల మనసులను గెలవాలని అహర్నిశలు కష్టపడ్డారు. అధికారంలో లేకపోయినా సొంత డబ్బుతో 29సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశాను. తనను గెలిపిస్తే ఎంత చేయ గలనో మంగళగిరి ప్రజలు ఆలోచించాలి, రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి నన్ను ఆశీర్వదించాలని లోకేష్ కోరారు.

## లోకేష్ దృష్టికి చినకాకాని సమస్యలు

చినకాకాని ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. గ్రామంలో అండర్ పాస్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం, బస్సు ఎక్కడానికి చాలా దూరం నడిచివెళ్లాల్సి వస్తోంది. చినకాకాని గ్రామాన్ని కార్పొరేషన్ లో కలపడం వల్ల ఇంటిపన్నులు భారీగా పెరిగాయి.



తమ గ్రామాన్ని పంచాయితీగానే కొనసాగించాలి. శ్మశానానికి స్థలం కేటాయించాలి. ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మించాలి. వేణుగోపాలస్వామి భూములను అనుభవిస్తున్న కౌలుదారులు సరిగా వేలం సొమ్ము చెల్లించకపోవడంతో జీతాల్లేక సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు.

పెదవడ్లపూడి హైలెవల్ చానల్ కింద తమ గ్రామానికి చెందిన 250ఎకరాల ఆయకట్టు ఉంది. ఎత్తిపోతల పథకం పూర్తిచేయాలి. కెనాల్ వద్ద దిమ్మెలస్థానంలో లాకులు ఏర్పాటుచేయాలి. 35ఏళ్లుగా చెరువుకట్టపై నివసిస్తున్న వారికి



శాశ్వత పట్టాలు అందజేయాలి. గ్రామశివార్లలో రైతులు పొలాలకు వెళ్లేందుకు ఉపకరించేలా బ్రిడ్జిని పునర్నిర్మించాలి. జాతీయరహదారి నుంచి రాజధానికి కనెక్టివిటీ రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలి. గ్రామంలోని పశువుల ఆసుపత్రిలో డాక్టర్ ను నియమించాలి. టిడ్కో గృహసముదాయాల్లో పేర్లు మార్చేసి ఇళ్లు ఉన్నవారికే మళ్లీ ఇచ్చారు. వాస్తవంగా ఇళ్లులేని వారికి ఇళ్లు ఇవ్వాలి. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది, డ్రమ్ముల్లో నీళ్లు పట్టుకోవాల్సి వస్తోంది.

గుంటూరు కెనాల్ కు ఆనుకొని ఉన్న భూములను 21ఎలో ఉంచడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఇక్కడ 50ఇళ్లు ఉన్నాయి. యువనేత లోకేష్ స్పందిస్తూ... అండర్ పాస్ విషయమై కేంద్రప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం. చినకాకానిలో పంచాయితీగా మార్చే విషయంలో మెజారిటీ ప్రజల అభీష్టం మేరకు నిర్ణయం తీసుకుంటాం. జనాభా దామాషా ప్రాతిపదికన భూసేకరణ చేసి శ్మశానానికి స్థలం కేటాయిస్తాం.





పెదవడ్లపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి రైతుల నీటి కష్టాలు తొలగిస్తాం. ఇళ్లులేని వారందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. కృష్ణానది నుంచి పైప్ లైన్ వేసి తాగునీటి సమస్యకు చెక్ పెడతాం. ఈ ఎన్నికల్లో మంగళగిరి ప్రజలు ఇచ్చే మెజారిటీనే నాకు కొండంత బలాన్నిస్తుంది. చంద్రబాబు, పవన్ తో పోరాడి మంగళగిరి అభివృద్ధికి నిధులు తెస్తానని లోకేష్ చెప్పారు.

## రాజధాని రైతులు వైసీపీ నేతలను నిలదీయండి

యర్రబాలెం రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... అమరావతి కోసం పోరాడిన మహిళలను బూటుకాళ్లతో తొక్కించారు, అక్రమ కేసులు బనాయించారు, సచివాలయానికి జగన్ పరదాలు కట్టుకొని వెళ్తున్నాడు. అమరావతి పనులు కొనసాగించి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేదా? ఏ మొఖం పెట్టుకుని ఇప్పుడు రాజధాని రైతులను ఓట్లు అడుగుతారు? అమరావతి ఇక్కడే ఉంటుందని నమ్మబలికి ఆర్కే వెన్నుపోటు పొడిచారు.



కేవలం అసంపూర్తిగా నిర్మించిన 5శాతం రాజధాని పనులు పూర్తిచేసి ఉంటే అమరావతిలో లక్షలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవి. అమరావతి ప్రాంతంలో ఇసుక, కంకర, మట్టితో సహా దోచుకెళ్లారు.

పెద్దదొంగను స్థానికంగా ఉండే చిన్నదొంగలు ఆదర్శంగా తీసుకున్నారు. ఈ ప్రాంతానికి వైసిపినేతలు వస్తే రైతులు నిలదీయాలి. కౌలు, రాజధానికి భూములిచ్చిన రైతుల సమస్యలను వందరోజుల్లో బకాయిలు ఇస్తాం, కౌలు బకాయిలన్నీ చెల్లిస్తాం. రాజధాని పనులు కొనసాగించి స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తాం, రాజధానిలోని పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యర్రబాలెం ప్రజలు స్థానిక సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. రాజధానికి భూములిచ్చామని కక్షగట్టి పెన్షన్లు తీసేశారు, కౌలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఎసైన్డ్ భూముల్లో నివసించేవారికి పట్టాలు ఇవ్వాలి.

దళితులకు కమ్యూనిటీ హాలు నిర్మించాలి. యర్రబాలెంలో జాతీయ బ్యాంకు శాఖ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించాలి. టిడ్కో ఇళ్లను ఉచితంగా అందించాలి. కొత్తరేషన్ కార్డులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. అమరావతి ప్రాంతంలో నివసించే కూలీలు పనుల్లేక ఇబ్బంది పడుతున్నారు. ల్యాండ్ పూలింగ్ లో భూములిచ్చిన పిల్లలకు ఉచిత విద్య, ఉద్యోగాలు ఇవ్వాలి.

లోకేష్ స్పందిస్తూ... అధికారంలోకి వచ్చాక కోతల్లేకుండా పెన్షన్లు ఇస్తాం, కొండపోరంబోకు, ప్రభుత్వ భూముల్లో నివసించే వారికి శాశ్వత పట్టాలిస్తాం. భూగర్భ డ్రైనేజి, తాగునీరు, రోడ్ల నిర్మాణం చేపడతామని అన్నారు.



# అధికార పార్టీ ప్రలోభాలకు దూరంగా ఉండాలి

- ఐదేళ్లలో గోపాలపురానికి చేసింది శూన్యం
- దళిత యువకుల ప్రాణాలకు రక్షణ లేదు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

గోపాలనగరం, మహానాడు:

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలంలో బీజేపీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి, గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పురందేశ్వరికి తెలుగు మహిళలు హారతులు పట్టారు. ప్రచార కార్యక్రమంలో భారీగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీ ప్రలోభాలకు ప్రజలు దూరంగా ఉండాలని, ఐదేళ్లలో నియోజవర్గంలో వైసీపీ చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అక్రమ సంపాదనపై దృష్టి తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. దళిత యువ కుల మృతికి కారణమైన హోం మంత్రి వనితను ప్రజల తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఫ్లెక్సీల విషయంలో దళిత యువకుడు బలవన్మరణానికి హోం మంత్రి కారణమయ్యారని విమర్శించారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే అభివృద్ధి సాధ్యమ వుతుంది. గోపాలపురం నియోజవర్గ పరిధిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న స్మశాన భూముల సమస్య ను పరిష్కరిస్తాం.. రాజమండ్రి పార్లమెంటు పరిధిలో ఉన్న ఎన్డీఏ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# మైనార్టీలకు సంపదపై ప్రథమ హక్కు అనడం సిగ్గుచేటు

- దేశంలో కాంగ్రెస్ పాలన విధ్వంసమే
- రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి సాధినేని యామినీశర్మ

విజయవాడ, మహానాడు

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం బీజేపీ అధికార ప్రతినిధి సాధినేని యామినీ శర్మ మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ దేశ ప్రజలను దోచుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు.. కాంగ్రెస్ పాలన అంతా విధ్వంసమే దేశ ప్రజలు క్షమించరన్నారు.

కుల గణన చేసి ప్రజల ఆస్తిని లెక్కించి తిరిగి పంచుతామని అంటోంది కాంగ్రెస్..ప్రజల కష్టాన్ని లెక్కించి కులగణన చేసి పంచుతారట... కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆడవారి మంగళ సూత్రాన్ని కూడా వదిలే పరిస్థితి లేదు. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లో మైనారిటీలకు స్థానం కల్పిస్తారని అంటున్నారు.. బలవంతంగా ప్రైవేటు కంపెనీలపై అధికారాన్ని రుద్దుతారట.. ఓటు బ్యాంకు కోసమే మైనారిటీలను కాంగ్రెస్ ఉపయోగించుకుంటోందని దుయ్యబట్టారు. మత ప్రాతిపదికన కాంగ్రెస్ చేస్తున్న దుర్మార్గపు ఆలోచనను ఖండిస్తున్నామన్నారు. దేశ సంపాదనపైన ముస్లిం మైనారిటీలకు ప్రథమ హక్కు ఉండాలని కాంగ్రెస్ అనడం మతతత్వ రాజకీయం కాదా...ముస్లింలను బుజ్జగించడానికి మేనిఫెస్టోలో ఇదంతా రాసుకున్నారా? అని ప్రశ్నించారు.



ఇక్కడ సీపీ, డీజీ ఇంటెలిజెన్స్‌లను ట్రాన్స్‌ఫర్ చేశారు.. రాజకీయాలకు కొమ్ముకాస్తే ఇలాంటివే జరుగుతాయని హెచ్చరించారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144